
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



యాదాద్రి
భువనగిరి

20

మంగళవారం 2 జనవరి 2018



ఆలయంలో చిన్ని కృష్ణుడుగా కొలువుదీరిన లక్ష్మీనృసింహుడు

చిన్ని కృష్ణుడిగా లక్ష్మీనృసింహుడు

నాలుగో రోజుకు అధ్యయనోత్సవాలు

నేత్రపర్వంగా నవనీత కృష్ణాలంకార సేవ

రాత్రికి కాళీయమర్దనుడిగా దర్శనం



నూతన సంవత్సరం సందర్భంగా ఆలయంలో కిటకిటలాడుతున్న దర్శన క్యూలైన్లు

యాదగిరీశుడికి...
కాసుల వర్షం

- గత ఏడాది కంటే రూ.24.57 కోట్లు అధికం..
- 2017లో రూ.108.88 కోట్లు.. 2016లో రూ.84.31 కోట్లు
- స్వామివారు బాలాలయంలో కొలువైనా.. తగ్గని భక్తుల రాక..

యాదాద్రి శ్రీ లక్ష్మీ నృసింహుడికి గతేడు కాసుల వర్షం కురిసింది. ఆలయ పునర్నిర్మాణం సందర్భంగా సౌకర్యాలు అంతగా లేకున్నా... బాలాలయంలో కవచమూర్తుల దర్శనమే జరుగుతున్నా... తమ ఇష్టదైవ సందర్శనకు భక్తులు ఏమాత్రం తగ్గలేదు. సరికదా.. 2016 సంవత్సరంతో పోలిస్తే 2017లో ఇంకా ఎక్కువగానే దర్శించుకున్నారు. దీంతో 2016లో స్వామివారికి రూ.84.31 కోట్ల ఆదాయం లభించగా 2017లో రూ.24.57 కోట్ల అధికంగా అంటే.. రూ.108.88 కోట్ల ఆదాయం లభించడం విశేషం.. ఇప్పుడే ఇలా ఉంటే ఆలయ పునర్నిర్మాణం పూర్తయితే భక్తుల రాక భారీగా పెరిగే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు.

- ఆంధ్రజ్యోతి, యాదాద్రి

8

ప్రథమ స్థానమే...
లక్ష్యం



- జిల్లాను అన్ని రంగాల్లో ముందుంచాలి
- భూ రికార్డుల శుద్ధీకరణ.. గొర్రెల పథకం విజయవంతం
- ఈ నెలాఖరుకు మిషన్ భగీరథ పూర్తి
- దిగ్విజయంగా కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణ
- 2018లో కలిసికట్టుగా జిల్లా అభివృద్ధికి కృషి
- నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ అనితారామచంద్రన్

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

కొత్త సంవత్సరంలో అధికారులు, ఉద్యోగులు కలిసికట్టుగా పనిచేసి.. జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని కలెక్టర్ అనితా రామచంద్రన్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆమె 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

3లో...



దేశ్ ముఖిలోని సాయి బృందావనంలో భక్తుల బారులు

ఉత్సాహంగా నూతన సంవత్సర
వేడుకలు

- ఆలయాల్లో భక్తుల కోలాహలం
- సంబరాల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, కలెక్టర్, అధికారులు



కలెక్టరేట్‌లో నూతన వేడుకలు

9లో...



భువనగిరి, మునుగోడు నియోజకవర్గాల
ఇన్ చార్జిలను గుర్తించం
- ఎమ్మెల్సీ కోమటిరెడ్డి

సొంత పార్టీపైనే విమర్శలా..
- భువనగిరి నియోజకవర్గ ఇన్ చార్జి అనిల్ కుమార్‌రెడ్డి



7లో...



నిండు చందురుడు
- అతిపెద్ద పరిమాణంలో చంద్రుడి సాక్షాత్కారం



గూడూరు టోల్ ప్లాజా వద్ద
ట్రాఫిక్ జామ్

9లో...



సూర్యాపేట జిల్లా చివ్వెంలలో మోటార్ స్విచ్ ఆన్ చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

రైతును ఆదుకునేందుకే..
నిరంతర విద్యుత్
- సీఎం వ్యూహం వల్లే విజయం
- మంత్రి జగదీష్‌రెడ్డి

7లో...

తరుణి



చిట్కాలు..

- దుస్తులపై పడిన రక్తపు మరకలు పోవాలంటే మరక పడిన దుస్తును వేడి నీళ్లల్లో నానబెట్టి, స్నానపు సబ్బుతో రుద్దాలి. ఇలా చేస్తే రక్తపు మరకలు పోతాయి.
- రోజుకు ఒక కప్పు డికాషన్ తాగితే ఆరోగ్యానికి చాలా మంచింది. డికాషన్ రక్తాన్ని శుద్ధి చేస్తుంది.

అందం



నెక్..తళుక్..!

"కంఠాభరణంఅంటే ఒకప్పుడు పెద్ద పెద్ద నెక్లెస్‌లు, బంగారు గొలుసులు (లాంగ్‌చైన్స్) తదితర బంగారు ఆభరణాలు.. మరి ఇప్పుడో మెడని మెరిపించేందుకు ఎన్నో రకాల ఫ్యాన్సీ జ్యువెలరీ మార్కెట్లోకి వచ్చేసింది. అందమైన మెడను అపురూపంగా మార్చడానికి వివిధ రకాల కంఠాభరణాలు సిటీగర్ల్స్ ఫ్యాన్స్‌గా మార్చేస్తున్నాయి."

- భూదాన్‌పోచంపల్లి

కొత్తదనం అంటే ఇట్టే అల్లుకుపోయే నగర యువత మెడను.. అంతే ఆప్యాయంగా అల్లుకుపోతున్నాయి నెక్ చోకర్స్. నిజానికి పురాతన ఫ్యాషన్స్‌లోనూ ఇవి భాగమేనని కొన్ని రుజువులు కనబడుతున్నా.. సిటీగర్ల్స్ 'నాటీ నెక్ చోకర్' అంటూ ముద్దుగా పిలుచుకునే ఈ ఫ్యాన్సీ జ్యువెలరీ ఇప్పుడు హాట్ ట్రెండ్.

మెడకు తగ్గట్టుగా..

ఒక్కొక్కరి ముఖవచ్చస్సు ఒక్కోలా ఉంటుంది. అలాగే మెడ కూడా ఒక్కోలా ఉంటుంది. అయితే అన్ని రకాల ముఖాకృతులకు, మెడతీరుకు తగ్గట్టుగా విభిన్న రకాల వెరైటీల్లో నెక్ చోకర్స్ అందుబాటులోకి రావడం.. వీటి విజయానికి ప్రధాన కారణమని ఫ్యాషన్ డిజైనర్లు అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండా ఇవి చాలా లైట్ వెయిట్ కావడంతో మెడ భాగంలో ఇబ్బంది లేకుండా చక్కగా అమరిపోతున్నాయి. మెటాలిక్, స్ట్రాప్స్, లేస్‌లు, స్టోన్స్.. మెటీరియల్‌తో ఇవి రూపొందుతున్నాయి. రాళ్లు పొదిగిన చెయిన్స్, మధ్యభాగంలో అచ్చం ఆభరణంలా బీడ్స్.. వగైరాలతో చోకర్‌లు అత్యంత ఆకర్షణీయంగా యువతులు ఫ్యాషన్స్‌తో ఒదిగిపోతున్నాయి. ఇవి విభిన్న రంగుల్లో అందుబాటులో ఉన్నప్పటికీ సీజన్‌కు తగ్గట్టుగా మెరూన్, బ్లాక్, వైట్.. వంటి హాట్ కలర్స్ ఇప్పుడు ట్రెండీగా మారాయి. 'అమ్మాయిలకు చోకర్స్ బోల్డ్ అప్పీల్‌ను, గర్లీ లుక్‌ను అందిస్తాయి' అని ఫ్యాషన్ రంగ నిపుణులు చెబుతున్నారు.

నెక్ చోకర్ లవర్స్‌కు సూచనలు..

- గోల్డ్, సిల్వర్‌కు రెడ్/బ్లాక్/వైట్/ఇండిగోబ్లూ మ్యాచింగ్.
- హైపోనీ టెయిల్ ఉంటే నెక్ చోకర్ మరింత బాగా హైలెట్ అవుతుంది.
- బ్రైట్ కలర్ లిప్‌స్టిక్‌తో మ్యాచ్ అవుతుంది.
- స్కర్ట్స్‌తోపాటు సన్‌గ్లాసెస్, బాబ్ గ్లాసెస్ ధరించిన సమయంలో ఇవి సరైన మ్యాచింగ్‌గా చెప్పొచ్చు.

మహిళల రక్షణకు ఎన్నో చట్టాలున్నా వివక్షకు గురవుతూనే ఉన్నారు. గృహహిసంతో పాటు గడపదాటి అడుగుబయట పెడితే చాలు అనేక మంది నిత్యం వేధింపులకు గురవుతున్నారు. మహిళలు పురుషులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ అసమానతలు తప్పడం లేదు. లైంగిక వేధింపులు, హింస పెరుగుతోంది. ప్రేమ పేరిట యువతుల హత్యలు, వరకట్న వేధింపులు, హత్యలు జరుగుతున్నాయి. అయితే మహిళల భద్రత చట్టాలపై అవగహన పెంచుకుని సమస్యత నుంచి బయటపడాలని మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పేర్కొంటున్నారు. మహిళలు చైతన్యమై స్వీయ రక్షణ పొందాలని సూచిస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీ టీంలతో బహిరంగ ప్రదేశాలలో మహిళలపై కొంత మేర వేధింపులు తగ్గాయని అధికారులు పేర్కొంటున్నారు.

చట్టాలు సరే.. రక్షణ ఏదీ?



భువనగిరి టౌన్, జనవరి 1: మహిళల భద్రత, ఆత్మగౌరవం కోసం దేశంలో అనేక చట్టాలున్నాయి. రాజ్యాంగం కూడా మహిళలకు ప్రాథమికహక్కులను కల్పించింది. ఈ చట్టాల అమలు తీరే సక్రమంగా ఉండడం లేదని మహిళా సంఘాలు పేర్కొంటున్నాయి.

మహిళల ప్రాథమిక హక్కులు...

- సమానత్వపు హక్కు.
- కులం, మతం, జాతి, పుట్టిన ప్రదేశం, లింగం ఆధారంగా వివక్షత ఉండరాదు.
- మహిళలు, పిల్లల అభివృద్ధి కోసం ప్రత్యేకమైన విధానాలు ఉండాలి.
- ప్రభుత్వ ఉద్యోగాలలో సమాన అవకాశాలు.
- రాజ్యాంగం ప్రసాదించినస్వేచ్ఛకు హామీ
- నచ్చిన వృత్తిలో కొనసాగే హక్కు.
- వ్యక్తిగత స్వేచ్ఛ, జీవించే హక్కు
- కులం, మతం, ప్రాంతం, స్త్రీ పురుష తారతమ్యాలు లేకుండా 14 ఏళ్ల వ్యవధిలోపు బాలబాలికలందరికి ప్రాథమిక విద్య పొందే హక్కు.

హిందూ వివాహ చట్టం.

హిందూ వివాహచట్టం మే 18, 1955 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం కోర్టు ద్వారా విడాకులు పొందకుండా మరో వివాహం చేసుకోవడం నేరం. 21 సంవత్సరాలు నిండిన యువకులను 18 సంవత్సరాలు నిండిన యువతులకే వివాహం జరిపించాలి. బహుభార్యత్వం నిషేధం. సరైన కారణం చూపి కోర్టు ద్వారా విడాకులు పొందవచ్చు. విడాకులు పొందిన మహిళకు భర్త కోర్టు ఆదేశాల మేరకు మనోవర్తి చెల్లించాల్సి ఉంటుంది. పిల్లల సంరక్షణ అంశాన్ని చట్టపరిధిలో న్యాయస్థానం నిర్ణయిస్తుంది. విడాకులు పొందిన జంట తిరిగి కలిసి కాపురం చేయాలనుకుంటే కోర్టు ద్వారా దాంపత్య హక్కుల పునరుద్ధరణ అనుమతులను పొందాల్సి ఉంటుంది. అలాగే పిల్లలు లేని దంపతులు చట్ట పరిధిలో దత్తత తీసుకునే వీలుంది.

ఆస్తి హక్కు చట్టం...

తండ్రి సంపాదించిన ఆస్తిలో వివాహిత కుమార్తెకు కూడా సమాన వాటా ఉండేలా 1985లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్ టీఆర్ చొరవతో చట్టం రూపొందించబడింది. ఈ చట్టం ప్రకారం తండ్రి ఆస్తిలో కుమార్తెకు సమాన వాటా లభిస్తుంది. లేని పక్షంలో సరైన ఆధారాలతో న్యాయవాది ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు.

వివాహ నమోదు చట్టం...

వివాహం చేసుకున్న మహిళకు పూర్తిస్థాయి భద్రత కల్పించేందుకు వివాహ రిజిస్ట్రేషన్ నమోదు చట్టాన్ని 2002లో రూపొందించారు. ఈ మేరకు వివాహం చేసుకున్న ప్రతి జంట తమ వివాహాన్ని సదరు కార్యాలయంలో నమోదు చేసుకోవాలి.

ముస్లింల వివాహ చట్టం..

వధూవరులిద్దరూ ముస్లిం మతస్థులై ఉండాలి. సాక్షుల నడుమ వివాహం జరుగుతుంది. వివాహానికి వధూవరుల ప్రతిపాదన ఆమోదం కావాలి. నిషిద్ధ బంధుత్వంలోని వివాహాలు చెల్లవు. ఒకే సమయంలో ఒక పురుషుడికి నలుగురికన్నా ఎక్కువ మంది భార్యలు ఉండరాదు. వివాహ సమయాన భర్తనుంచి భార్య మెహర్ ధనం/ స్థిరచ రాస్తులను అందుకునే వీలుంది. అయితే నచ్చని భార్యకు భర్త తలాక్ రూపకంలో మహ్మదీయ వివాహం రద్దు చట్టం ప్రకారం భర్త నుంచి విడాకులను కోరుతూ భార్య కోర్టులో పిటీషన్ దాఖలు చేయవచ్చు. అయితే తిబుల్ తలాక్ రూపకంలో విడాకులు ఇచ్చే భర్తపై కేసు నమోదు చేయవచ్చంటూ ఇటీవలే కేంద్రం చేసిన చట్టం సంచలనంగా మారింది.

మహిళలను వీడని కష్టాలు

అవగాహనతోనే రక్షణ..

క్రిస్టియన్ వివాహాల చట్టం..

క్రైస్తవుల వివాహ చట్టం 1872 నుంచి అమల్లో ఉంది. మతగురువు/రిజిస్ట్రార్ వివాహ తంతు జరిపించి వివాహం జరిగినట్టుగా సర్టిఫికెట్ అందజేస్తారు. ఇరువురి మధ్య మనస్పర్థలు వస్తే క్రైస్తవుల విడాకుల చట్టం 1868 ప్రకారం కోర్టు ద్వారా విడాకులు పొందవచ్చు.

సైబర్ నేరాలు..

మహిళలను ఈ-మెయిల్, కంప్యూటర్, సెల్‌ఫోన్ల ద్వారా వేధిస్తే ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2008 ప్రకారం నిందితుల పై సైబర్ నేరం కేసును నమోదు చేస్తారు. నమోదు చేస్తారు. విద్యా సంస్థల్లో ర్యాగింగ్ నిషేధానికి 1997లో ర్యాగింగ్ నిరోధక చట్టాన్ని అమల్లోకి తెచ్చారు. నేరం నిరూపణ అయితే ఆ యువకుడిని కళాశాల నుంచి తొలగిస్తారు. జైలు శిక్ష, జరిమానా విధిస్తార్ను, మానవ అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని 1986 నుంచి అమల్లోకి తెచ్చారు. బాలికలకు, యువతులకు, మహిళలకు మాయమాటలు చెప్పి మోసం చేసి ఇతర ప్రాంతాలకు తరలించి వ్యభిచార చేయించే నిందితులపై ఈ చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తారు. నేరం నిరూపణ అయితే ఏడేళ్ల నుంచి 10 ఏళ్ళ వరకు జైలు శిక్ష విధిస్తారు.

పని చేసే చోట లైంగిక వేధింపుల నిరోదక, నిషేధ/పరిష్కార చట్టం -2013 చట్టం ద్వారా ఉద్యోగినులు రక్షణ పొందవచ్చు. సమాన పనికి సమాన వేతనాల చట్టం-1976 ద్వారా పురుషులతో సమానంగా మహిళలు సమాన వేతనాన్ని పొందవచ్చును. ఆడశి శువుల భ్రూణహత్యలను నిరోధించేందుకు గర్భస్థ శిశువు ఆరోగ్య పరిరక్షణ చట్టం-2002 రూపొందించారు. స్కానింగ్ ద్వారా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే వైద్యుల పై ఈ చట్టం ద్వారా కేసు నమోదు చేస్తారు. అలాగే మహిళలపై జరిగే హింస, దౌర్జన్యంపై కేవలం మహిళా పోలీసులే విచారణ జరపాలని చట్టాలు పేర్కొంటున్నాయి.

వరకట్న నిషేధ చట్టం...

వరకట్న నిషేధ చట్టాన్ని 1961లో ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. ఇది అమలవుతున్న దాఖలాలు లేవు. వరకట్నం అడిగే వరుడుపై అతడి కుటుంబసభ్యులపై పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు. అయితే ఫిర్యాదు నిరుపణ అయితే భర్తకు జైలుతో పాటు తీసుకున్న వరకట్నం ఆధారంగా జరిమానా విధిస్తారు.

గృహహింస నిరోధక చట్టం-2005

కుటుంబంలో మహిళలు ఎదుర్కొంటున్న హింస నుంచి రక్షణ కల్పించేందుకు 2005లో గృహహింస చట్టాన్ని అమల్లోకి తెచ్చారు.



నిర్భయ చట్టం...

ఢిల్లీలో జరిగిన అత్యాచారం అనంతరం నిర్భయ చట్టం- 2013ని అమల్లోకి తెచ్చారు. గతంలో హత్యాచారం జరిగినా, ప్రయత్నం చేసినా కేసు నమోదు చేసే అవకాశం ఉండేది. కానీ సవరించిన చట్టం ప్రకారం శారీరక సంబంధాల కోసం మహిళలను ప్రత్యక్షంగా లేదా పరోక్ష్యంగా అసభ్యకరంగా వేధించినా, ద్వందార్థాలతో మాట్లాడినా, అశ్లీలచిత్రాలు, ఫోటోలు చూపించినా 2013 చట్టం ప్రకారం కేసు నమోదు చేస్తారు. ఉద్దేశపూర్వకంగా మహిళలపై యాసిడ్ దాడులు చేస్తే సెక్షన్ 326-ఏ, 326-బి ప్రకారం కేసు నమోదు చేస్తారు. నిరూపణ అయితే నిందితుడికి 5 నుంచి 10ఏళ్ళ వరకు జైలు శిక్ష, జరిమానా విధిస్తారు.

చట్టాల అమలే ప్రశ్నార్థకం...



మహిళల భద్రతకు, హక్కుల పరిరక్షణకు ప్రస్తుతానికి సరిపడా చట్టాలు ఉన్నాయి. అయితే వాటి అమలే ప్రశ్నార్థకంగా ఉంది. సమస్యలపై మహిళలు ఐక్యంగా పోరాడాలి. 24 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ ఆమోదిస్తే మహిళలకు మరింత భద్రత లభిస్తుంది.

- వెంకటరత్నం,రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్

చట్టాలతోనే మహిళా సమస్యలకు చెక్ ...



చట్టాలు, హక్కులపై అవగహన పెంపొందించుకోగలిగితే మహిళా సమస్యలకు చెక్ పడినట్టే. బాధిత మహిళ న్యాయం కోసం ఎవరిని ఆశ్రయించాలి, ఏ చట్టం ప్రకారం ఫిర్యాదు చేయాలి, మహిళా హక్కులు, మహిళా చట్టాల పై నిరంతరం అవగహన కల్పిస్తున్నాం. ప్రతి మహిళ ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలి.

- మంజుషా, హైకోర్టు న్యాయవాది

అవగాహన కలిగి ఉండాలి..



మహిళల చట్టాలు, హక్కుల పై మహిళలు అవగాహన కలిగి ఉండాలి దీంతో విపత్కర పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవచ్చు ఈ దిశగా బాధిత మహిళలకు మాశాఖ నిరంతరం అండగా ఉంటోంది. అవసరమైన జంటలకు కౌన్సెలింగ్ కూడా నిర్వహిస్తున్నాం. ప్రతి మహిళ సమస్యలపై స్పందించడం అలవరుచుకోవాలి.

- పి శారద, జిల్లా స్త్రీ శిశు సంక్షేమశాఖ అధికారి

న్యూ ఇయర్ బేబీలు..

యాదాద్రి, జనవరి1(ఆంధ్రజ్యోతి): ఆంగ్ల సంవత్సరాది అందరికి ప్రత్యేకమైంది.. కొత్త సంవత్సరం నుంచి అన్ని శుభాలే కలుగాలని.. కొత్త కొత్త నిర్ణయాలు.. ఆశయాలతో ముందుకుసాగుతుంటారు. అయితే అటువంటి కొత్త సంవత్సరం ఆరంభం జనవరి1వ తేదీననే తల్లిపేగు తెచ్చుకుని పుట్టిన శిశువులు న్యూఇయర్ బేబీలుగా మరింత ప్రత్యేకమైన వారు. ఈ విధంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో ఇద్దరు శిశువులు ఈ ప్రత్యేక తేదీన జన్మించారు. నల్లగొండ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ముగ్గురు శిశువులు జన్మించారు.







భువనగిరి ఏరియా ఆస్పత్రిలో... మోటకొండూరుకు చెందిన మౌనిక- జ్ఞానేశ్వర్‌రావు దంపతలుకు మొదటి సంతానం.. ఆడ శిశువు, మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జీవనోపాధికి వలస వచ్చిన చిరు వ్యాపారులు మాదమ్మ- దామోదర్‌కు మూడో సంతానం.. మగ శిశువు, నల్లగొండ జిల్లా కేంద్ర ఆస్పత్రిలో జన్మించిన శిశువులు

అన్ని రంగాల్లో జిల్లా ప్రథమ స్థానమే లక్ష్యం

కలెక్టర్ అనితారామచంద్రన్

యాదాద్రి, జనవరి1(ఆంధ్రజ్యోతి): కొత్త సంవత్సరంలో అన్నిస్థాయిల్లో అధికారులు, ఉద్యోగులు కలిసికట్టుగా పనిచేసి.. జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపడమే ధ్యేయంగా ముందుకు సాగుతామని యాదాద్రి భువనగిరి కలెక్టర్ అనితా రామచంద్రన్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆమె ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ గతసంవత్సరంలో ప్రారంభమైన పలు పథకాలు.. కొత్త ఏడాదిలో పూర్తయి ప్రజలకు ప్రయోజనాలు అందుతాయన్నారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించడమే సంతోషం కలిగిస్తుందని, అందుకు అన్నిస్థాయిల్లో కృషి జరగాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రికార్డుల శుద్ధీకరణ పథకం జిల్లాలో విజయవంతంగా అమలు జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ నుంచి గ్రామ రెవెన్యూ అధికారి వరకు అన్నిస్థాయిలో సిబ్బంది బాధ్యతగా పనిచేసి కార్యక్రమాన్ని విజయవతం చేయ డం పట్ల ఆమె అభినందనలు తెలిపారు. గొర్రెల పంపిణీ పథకాన్ని కూడ అక్రమాలకు అవకాశాలు లేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు.

ఈ నెలాఖరుకు మిషన్ భగీరథ పూర్తి

జిల్లాలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం చేపడుతున్న మిషన్ భగీరథ పథకాన్ని ఈనెలాఖరు వరకు పూర్తి చేయడానికి నిర్మాణ సంస్థలపై ఒత్తిడి పెంచినట్టు చెప్పారు. ఘనాపూర్ నుంచి 545 గ్రామాల్లో ట్రయల్‌రన్ పూర్తి చేసి నీటి సరఫరా చేస్తున్నామన్నారు. ఈ ఆవాస ప్రాంతాల్లో జనవరిలో పనులు పూర్తి చేస్తామని పేర్కొన్నారు.

మరో 201 గ్రామాల్లో అంతర్గత పైప్‌లైన్ పనులు పూర్తిచేసి మార్చి నాటికి పూర్తిస్థాయిలో ఇంటింటికి రక్షిత నీరు నల్లాల ద్వారా అందుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు టెండర్లు పూర్తయినందున భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేస్తామని పేర్కొన్నారు. జిల్లాలో మరో ప్రతిష్టాత్మకమైన యాదాద్రి ఆలయ పనులు వేగవంతం చేయడానికి పనుల పురోగతిపై సమీక్షలు నిర్వహించి పూర్తి చేస్తామన్నారు.

CLASSIFIEDS

మార్కెటింగ్ & సేల్స్

★ JSR గ్రూప్ సన్‌సిటి యాదగిరి గుట్ట వరంగల్ నుండి Hyd నేషనల్ హైవేలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్‌కు టీమ్ లీడర్స్ స్త్రీ / పు 25 సం॥ పై బడిన వారు కావలెను. జీతం + కమీషన్ + ఇన్సెంటివ్స్ ఇవ్వబడును. సంప్ర : 9704243073

AJW-440191

BUSINESS OFFER

★ మా గ్లోబల్ సంస్థ నందు పనిచేస్తూ మీ ఇంటి వద్దనే ఉంటూ రోజుకి 50 smsలు పంపుతూ వారం వారం రూ.3500/- సంపాదించుకునే సువర్ణావకాశం. అందరూ అర్హులే. సంప్ర:9705847111, 9705843111

AJM - 393898

LOANS

★ అపరిమిత రుణాలు!!! ఆస్తి పై విద్యార్థులకు, రైతులకు, కొత్త వ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంకు తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. Unlimited Finance. ఫోన్: 8054949494, 8054959595 AJH-510

WANTED

★ ప్రముఖ ఫైనాన్స్ కంపెనీలలో మరియు బ్యాంకు అనుబంధ సంస్థలలో పని చేయుటకు అకౌంటెంట్స్, ఆఫీస్‌వర్కర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ అర్జంటుగా కావలెను. రూం + భోజనం ఫ్రీ. వెహికల్ అలవెన్స్ కలదు. సం॥ సెల్: 9640134854, 9640135089.

AJY_438656

4 Lines CLASSIFIED

NLG-100/-Only

SRPT-75/-Only

YGT-75/-Only

NLG+SRPT+YGT (3Dist) 200/-Only

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

ఆలేరు



భూ నిర్వాసితులకు అండగా ఉంటా : బబ్బూరి పోశెట్టి

యాదాద్రిరూరల్, జనవరి 1: యాదాద్రి భూ నిర్వాసితులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బబ్బూరి పోశెట్టి అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైటీడీఏ పేరుతో యాదాద్రిని అభివృద్ధి చేస్తూ మరోవైపు నిర్వాసితులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. నిర్వాసితుల కోరిక మేరకు ధర కేటాయించాలని లేనిచో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

సంక్షిప్తం



శుభాకాంక్షలు తెలుపుతున్న దృశ్యం

డీసీసీ అధ్యక్షుడు భిక్షమయ్యకు నాయకుల శుభాకాంక్షలు

యాదాద్రిరూరల్: నూతన సంవత్సరం పురస్కరించుకొని సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కలకుంట్ల బాలనర్సయ్య, యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు డీసీసీ అధ్యక్షుడు బూడిద భిక్షమయ్యగౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భిక్షమయ్యగౌడ్ జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, గుండ్లపల్లి భరత్‌గౌడ్, నాయకులు గందమల్ల నాగయ్యగౌడ్, బాలయ్యగౌడ్, శ్రీశైలం, కుమార్, వెంకట్‌రెడ్డి,ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆలేరు, జనవరి 1: ఐఎన్‌టీయూసీ రాష్ట్రకమిటీ ఆధ్వర్యంలో 2018 సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆవిష్కరించినట్లు ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జనగాం ఉపేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హైదరాబాద్‌లోని ఆయన స్వగ్రామంలో సంజీవరెడ్డిని పూలమాలలతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్డీ చంద్రశేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

కిటకిటలాడిన గుట్ట బస్టాండ్

యాదాద్రి రూరల్, జనవరి 1: గుట్ట బస్టాండ్ భక్తులు, ప్రయాణికులతో కిటకిటలాడింది. వరుస సెలవులు, నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని శ్రీలక్ష్మీనరసింహస్వామిని సోమవారం దర్శించుకునేందుకు భక్తులు గుట్టకు అధిక సంఖ్యలో వచ్చారు. తిరుగు ప్రయాణంలో భక్తులు సరిపోను లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గమ్యానికి చేరుకొనే బస్సుల కోసం నిరీక్షించాల్సి వచ్చింది.

ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు

ఆలేరు, జనవరి 1: నూతన సంవత్సరం వేడుకలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. యువకులు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. నూతన సంవత్సర కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఆదివారం రాత్రి విందులు, వినోదాలు చేసుకున్నారు. రాత్రి 12 తర్వాత కేరింతలు కొడుతూ వీధుల్లో ర్యాలీలు తీశారు. సోమవారం ఉదయం పలు ఆలయాలకు వెళ్లి ఈ ఏడాది తమ కుటుంబానికి శుభాలు కలిగించాలని కోరుతూ పూజలు చేశారు. మహిళలు తమ ఇంటి ముంగిట్లో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ రంగురంగుల అలంకారాలతో ముగ్గులు వేశారు.



మైండ్‌ట్రీ అకాడమీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కేక్ కట్ చేస్తున్న దృశ్యం

ఆలేరు మండలంలోని సోమవారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మైండ్‌ట్రీ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఉపాధ్యాయులు గంగధారి శ్రావణ్‌కుమార్, వంశీరెడ్డి, దాసి శంకర్, అపర్ణ, భరత్ పాల్గొన్నారు.

వాసవీపరపతి సంఘం ఆధ్వర్యంలో ఆర్య వైశ్య భవనంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పరపతి సంఘం అధ్యక్షుడు ఐడియా శ్రీను, నాయకులు కస్తూరి వెంకటేశ్, నీల రాఘవులు, శ్రీనివాస్, బాలరాజు, శ్రీను, సంతోష్, చంద్రశేఖర్, తోట శివ, కస్తూరి శ్రీను పాల్గొన్నారు.





రాజాపేటలో నూతన సంవత్సర కేక్‌ను కట్ చేస్తున్న నాయకులు

బొమ్మలరామారం: మండలంలో నూతన సంవత్సర వేడుకలను సోమవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. మండలంలోని తిరుమలనాథస్వామి ఆలయం, పర్వతాపూర్ గ్రామశివారులో గల సాయిధామంతో పాటు మండలానికి అతి సమీపంలో గల కీసరగుట్టలోని శివాలయాల్లో మండల ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎంపీపీ బొల్లంపల్లి తిరుపతిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మోకు మధుసూదన్ రెడ్డి, జడ్పీటీసీ మర్రి జయమ్మ, ఆయా పార్టీల నాయకులు గూదె బాలనర్సింహ, ఆంజనేయులు, రాజేందర్‌రెడ్డి తదితరులు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

తుర్కపల్లి: మండలంలో నిర్వహించిన వేడుకల్లో యువత కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. నూతన సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు.

మోటకొండూర్: మండలంలో సోమవారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.

రాజాపేట: మండలంలోని నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రాజిరెడ్డి, బిల్ల శ్రీను, చామకూర గోపాల్‌గౌడ్, నరేందర్, కళమ్మ, రమాదేవి, వాణి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

యాదాద్రిరూరల్, జనవరి 1: మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో తయారు చేయించిన 2018 నూతన క్యాలెండర్‌ను సోమవారం గుట్ట మున్నూరుకాపు సంఘం భవనంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పుప్పాల నర్సింహులు, నాయకులు రాజయ్య, ప్రకాష్‌బాబు, గోపాల్, రాజయ్య, అనిల్, శ్రీహరి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలి



హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసిన ఆలేరు నేతలు

ఆలేరు, జనవరి 1: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తేవడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు ఐక్యంగా పని చేయాలని ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కోరారు. ఆలేరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నాయకులు పలువురు సోమవారం రాజగోపాల్‌రెడ్డిని హైదరాబాద్‌లోని నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు అందజేసి శాలువాతో సన్మానించారు. పార్టీ అధినేత్రి సోనియమ్మ కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ప్రజలు ఆశించినట్టుగా రాష్ట్రంలో పాలన సాగడం లేదని ఆందోళన వెలిబుచ్చారు. కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు న్యాయం చేకూరుతుందని తెలిపారు. రాజగోపాల్‌రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వారిలో కాంగ్రెస్ ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ పల్లె శ్రీనివాస్‌గౌడ్, నాయకులు లక్క్యాకుల రాములు, చాడ సురేందర్‌రెడ్డి, చింతకింది వెంకులు, రవీందర్‌రెడ్డి, కూళ్ల సిద్దులు పలువురు ఉన్నారు.

రాజాపేటలో ఆరుట్ల కమలాదేవి వర్ధంతి



ఆరుట్ల దంపతుల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

రాజాపేట, జనవరి 1: మండలంలోని రఘునాథపురం, రాజాపేట గ్రామాల్లో సోమవారం ఆరుట్ల కమలాదేవి వర్ధంతిని నిర్వహించారు. ఆరుట్ల దంపతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆరుట్ల సేవలను, ఉద్యమ పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు ఊట్కూరి భాగ్యలక్ష్మిఅశోక్‌గౌడ్, నరేందర్, మహాలక్ష్మి, కళమ్మ, లక్ష్మణ్, సంపత్, వినోద్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

తుర్కపల్లి, జనవరి 1: తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన గురుగు సోమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న తెలంగాణ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ కల్లూరి రాంచంద్రారెడ్డి వారి కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ పరిరక్షణ సమితి సభ్యులు బొల నర్సిరెడ్డి, కిష్టయ్య, కమలాకర్, కనకరాజు, సత్తయ్య, కొండల్, కరుణాకర్, లక్ష్మణ్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

దోసకాయ 24, సొరకాయ 10, టమాట 10, చిక్కుడు 40, క్యాప్సికం 48, మిర్చి (సన్న) 36, మిర్చి(దొడ్డు) 40, క్యారెట్ 60, క్యాబేజీ 40, బెండకాయ 40, దొండకాయ 36, చామగడ్డ 38, బీరకాయ 50, కాకరకాయ 40, ఆలుగడ్డ 16, వంకాయ 12, బీట్‌రూట్ 60, గోకర 48, బీన్స్ 60, ఉల్లిగడ్డ తెల్లది 30, ఎర్రది 32.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట

లక్ష్మి - హాలో

భువనగిరి

వేణుగోపాల స్వామికి వెండి బహూకరణ

బీబీనగర్, జనవరి 1: మండలంలోని మహదేవ్‌పూర్ గ్రామంలో గల వేణుగోపాలస్వామికి పాకాల రమేష్ అనే భక్తుడు వెండి పాదాల కోసం కిలో వెండిని అందజేశారు. సోమవారం ఆలయంలో పూజలు నిర్వహించి ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నాయకులు నాగరాజు, పాండురంగంగౌడ్, అర్చకుడు శ్రీమన్నారాయణచార్యులు పాల్గొన్నారు.


వెండిని బహూకరిస్తున్న రమేష్

అంబరాన్నంటిన నూతన వేడుకలు

• సంబురాల్లో ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే

భువనగిరిటౌన్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకలను జిల్లా కేంద్రం భువనగిరిలో ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. సోమవారం నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ బాణసంచా కాల్చి కేక్‌కట్ చేసి సందడి చేశారు. తెల్లవారుజామునే ఆలయాల్లో భక్తుల రద్దీ నెలకొంది. పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వాట్సాప్‌లు, మెసేజ్‌లతో హోరెత్తించారు. నూతన సంవత్సరంలో అంతా మేలు జరగాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి కేక్‌ను కట్‌చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు. ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. నాయకులు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. మునిసిపల్ చైర్ పర్సన్ సుర్వి లావణ్య, కంపోస్టు యార్డులో పారిశుధ్య కార్మికులతో కలిసి కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కార్యకర్తలతో కలిసి భువనగిరిలో కేక్‌ను కట్ చేసి సంబురాలు నిర్వహించారు. తెలంగాణ ప్రైవేటు ఉద్యోగుల సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు ఆకుల జయమ్మ మునిసిపల్ చెత్త సేకరణ వాహనంలో మహిళా పారిశుధ్య కార్మికులతో కలిసి కేక్‌ను కట్ చేశారు. పచ్చల కట్ట సోమేశ్వరాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఇరుకుల రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ శివారులోని శ్రీరేణుక ఎల్లమ్మ ఆలయంలో భక్తులు పోటెత్తారు. హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి నెయ్యాభిషేకం, పడిపూజ నిర్వహించి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఆలయ కమిటీ చైర్మన్ బెలిదె వెంకన్న, అధ్యక్ష, కార్యదర్శులు నాగభూషణం, సత్యం పాల్గొన్నారు. భువనగిరి ఖిల్లాపై పర్యాటకులు సందడి చేశారు.


భువనగిరిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, చైర్‌పర్సన్ లావణ్య

బీబీనగర్: బీబీనగర్ మండలంలో ప్రజలు సోమవారం న్యూఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నాపెద్దా వయోబేధం లేకుండా ప్రజలు న్యూఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. పల్లెలు, పట్టణాల్లో అర్ధరాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి బాణసంచా కాల్చి 2017 సంవత్సరానికి వీడ్కోలు చెప్పారు. ఆయా గ్రామాల్లోని పుణ్యక్షేత్రాలకు వెళ్లి దైవదర్శనాలు చేసుకున్నారు.

సాయిసిటీలో న్యూఇయర్ సందడి...

మండలంలోని కొండమడుగు సాయిసిటీలో సోమవారం నూతన సంవత్సర సందడి నెలకొంది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన సాయిబాబా విగ్రహాన్ని సందర్శించి తిలకించేందుకు బీబీనగర్ మండలం నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వందలాదిగా ప్రజలు తరలివచ్చి సాయిసిటీని సందర్శించారు. ఎత్తయిన సాయిబాబా విగ్రహం వద్ద సెల్ఫీలు దిగేందుకు పోటీపడ్డారు.


భువనగిరిలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ రాజగోపాల్‌రెడ్డి


ఆలయంలో భక్తుల పూజలు


సాయిబాబా విగ్రహం వద్ద భక్తుల సందడి

సంక్షిప్తం

మృతుని కుటుంబానికి పైళ్ల ఫౌండేషన్ చేయూత

భువనగిరిరూరల్, జనవరి 1: భువనగిరి మండలం అనంతారం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త జిన్నా వెంకటేష్ గుండెపోటుతో మృతి చెందాడు. పైళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థిక సాయాన్ని సోమవారం గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, సర్పంచ్ విఠల్ రఘురామయ్య బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల నాయకులు కొలుపుల అమరేందర్, చిందం మల్లికార్జున్, హరిబాబు, పాండు, వెంకట్, జంగయ్య, జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.


క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

బీబీనగర్, జనవరి 1: మండలంలోని వెంకిర్యాల గ్రామంలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి టీఆర్ఎస్ నాయకులు సోమవారం పాలాభిషేకం చేశారు. రైతులకు 24 గంటల పాటు విద్యుత్ సరఫరా అందించేందుకు సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయానికి హర్షిస్తూ కృతజ్ఞతగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అరిగె సుదర్శన్, రైతు కోఆర్డినేటర్ జంగయ్య, నాయకులు గౌరయ్య, సతీష్, శ్రీనివాస్, రఘుపతి, యాదయ్య పాల్గొన్నారు.


మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు

మంత్రి జగదీష్‌రెడ్డిని కలిసిన నాయకులు

ఆలేరు, జనవరి 1: ఆలేరు మండలానికి చెందిన పలువురు టీఆర్ఎస్ నాయకులు సోమవారం మంత్రి జగదీష్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సోమవారం కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు అందచేశారు. ఈసందర్భంగా ఆయనకు పుష్పగుచ్చాలు అందచేశారు. మంత్రికి శుభాకాంక్షలు అందజేసిన వారిలో పార్టీ మండల అధ్యక్షులు ఆకవరం మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి కోటగిరి ఆంజనేయులు, నాయకులు ఎండి మజహర్, దూడం మధు తదితరులు ఉన్నారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 2-1-2018

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ
ఇండేన్ డిసెంబరు 30వ తేదీ వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ కోసం 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ 16, సొరకాయ 10, టమాట 8, చిక్కుడు 38, క్యాప్సికం 36, గోకరకాయ 34, మిర్చి(లావు) 32, మిర్చి(సన్న) 30, క్యారెట్ 44, క్యాబేజీ 14, బిన్నీస్ 26, బెండకాయ 34, దొండకాయ 24, పొట్లకాయ 22, చామగడ్డ 26, కాకరకాయ 26, బీరకాయ 30, ఆలుగడ్డ 16, ఉల్లిగడ్డ 40, కీర 20, ఉల్లి పొరక 14, వంకాయ14.

సినిమాలు

భువనగిరి
ఓంకార్- ఒక్క క్షణం
వసుంధర- హలో
భద్రాద్రి - ఎంసీఏ
కేజేఆర్- టెన్

సంక్షేమం, అభివృద్ధిలో విఫలమైన ప్రభుత్వం

» కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి అనిల్‌కుమార్ రెడ్డి

యాదాద్రి, జనవరి1(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధిలో పూర్తిగా విఫలమైందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయన కార్యకర్తలతో కలిసి కేక్‌కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ప్రభుత్వం మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ అంటూ కమీషన్ పథకాల కార్యక్రమాలే చేపడుతున్నారని ఆరోపించారు. పది జిల్లాల ప్రజలకు వైద్యం అందించే నిమ్స్‌ను పూర్తి చేయడానికి నిధులు కేటాయించడం లేదన్నారు. నిరుద్యోగం తాండవిస్తున్నా ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. జిల్లాలో నిమ్స్, మూసీ కాల్వల పనులు అసంపూర్తి పనులను పూర్తి చేయడంలో ఎమ్మెల్యే, ఎంపీ విఫలమయ్యారని ఆరోపించారు. నియోజకవర్గంలో గ్రామగ్రామాన తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రచారం చేసి ప్రజలను చైతన్య పరుస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొనకొండ రాములు, పట్టణ అధ్యక్షుడు బీసుకుంట్ల సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కోట స్వామి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎడమ బాలకృష్ణ, నాయకులు బెండె శ్రీకాంత్, చెరుకు అచ్చయ్య గౌడ్, పవన్, బాలరాజు, నందు పాల్గొన్నారు.


కేక్‌కట్ చేస్తున్న నియోజకవర్గ ఇన్ చార్జి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

శబరిమలైకి బయలుదేరిన అయ్యప్ప భక్తులు

బొమ్మలరామారం, జనవరి 1: మండల కేంద్రంలో అయ్యప్ప మాలధారణ చేసిన అయ్యప్ప భక్తులు 41 రోజుల తమ దీక్షను పూర్తి చేసుకొని అయ్యప్పస్వామి దర్శనం కోసం శబరిమలకు సోమవారం ఇరుముడితో బయలుదేరారు. 41 రోజుల పాటు మండల కేంద్రంలో అయ్యప్ప పడి పూజలతో స్వామి వారికి పూజలు నిర్వహించారు. శబరిమలకు బయలుదేరిన వారిలో గురుస్వాములు వెంకటేశం, విజయరాములు, మహేశ్, సత్యనారాయణ, దయాకర్‌రెడ్డి, గోవర్ధనాచారి, రామకృష్ణ, ఐలయ్య, గణేష్ పాల్గొన్నారు.

సంక్షిప్తం



కుర్చీపై ఉంచిన వానర మృతదేహం

వానరానికి అంత్యక్రియలు

ఆత్మకూర్(ఎస్), జనవరి 1: మానవ జన్మకు సమీప సంబంధం గల వానరం మృతి చెందడంతో సంప్రదాయ పద్ధతిలో వానరానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నాడు ఓ రైతు. మండలంలోని కుడకుడ గ్రామ శివారున సోమవారం సబ్ స్టేషన్ వద్ద విద్యుదాఘాతంతో వానరం మృతి చెందింది. సమీపంలో ఉన్న గ్రామ రైతు లోడంగి లింగయ్య వానర మృత దేహాన్ని చూసి తీసుకవెళ్లి అంత్యక్రియలు నిర్వహించాడు. వానరం పై మానవత్వాన్ని చాటడంతో లింగయ్యను పలువురు అభినందించారు.



గాయపడిన స్టాలిన్

రోడ్డు ప్రమాదంలో యువకుడి గాయాలు

అనంతగిరి, జనవరి1: ఆగి ఉన్న లారీని ఢీకొట్టి ఘటనలో యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని తమ్మర పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శాంతినగర్‌కు చెందిన స్టాలిన్ పని నిమిత్తం బైక్‌పై కోదాడకు వస్తుండగా తమ్మర పెట్రోల్ బంక్ సమీపంలో ఆగి ఉన్న లారీని వెనక నుంచి ఢీకొట్టాడు. దీంతో తీవ్రంగా గాయపడిన స్టాలిన్‌ను కోదాడ ఏరియా ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఖమ్మంకు తరలించారు.

మృతుడి ఆచూకీ లభ్యం

చౌటుప్పల్ రూరల్, జనవరి1: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామ పంచాయతీ పరిధి లోని జిల్లెడుచెల్క గ్రామ శివారులో ఆదివారం మృతుడి ఆచూకీ లభ్యమైంది. మహబూబాబాద్ జిల్లా అడ్డాకుల మండలం రాచాల గ్రామానికి చెందిన కమ్మరి రాజు(32)గా గుర్తించారు. అనుమానా స్పద స్థితిలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు మృతదేహాన్ని గుర్తించారు. మృతికి కారణాలు తెలియ రావాల్సి ఉంది.

వివాహేతర సంబంధానికి అడ్డొస్తున్నాడని..

- ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య
- నిందితులను అరెస్టు చేసిన పోలీసులు

కొండమల్లేపల్లి, జనవరి 1: వివాహేతర సంబంధానికి భర్త అడ్డు వస్తున్నాడని ప్రియుడుతో కలిసి భార్య భర్తను హతమార్చినట్లు నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి సీఐ శివరాం రెడ్డి తెలిపారు. సోమవారం కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్ లో కేసు వివరాలు వెల్లడించారు. డిసెంబరు 28న మండలంలోని చెన్నారం గ్రామపంచాయతీ ఏపూరుతండాకు చెందిన రమావత్ సోమానాయక్ (33)ను భార్య భారతితోపాటు అదే తండాకు చెందిన ప్రియుడు రమావత్ శివలు కలిసి సోమనాయక్ నిద్రిస్తుండగా గొంతు నులిమి హత్యకు పాల్పడ్డారన్నారు. వివాహేతర సంబంధానికి అడ్డుపడుతున్నాడని సోమానాయక్‌ను అతడి భార్య హత్య చేసినట్లు సీఐ తెలిపారు. నిందితులను అరెస్టు చేసి దేవరకొండ కోర్టుకు రిమాండ్‌కు పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించిన ఐడీ పార్టీ సిబ్బంది హేమునాయక్, ప్రభాకర్, రవీందర్, నరేష్, సైదులును సీఐ అభినందించారు. ఈ సమావేశంలో ఎస్ఐలు శంకర్‌రెడ్డి, శ్రీనివాస్, ఏఎస్ఐ హనుమంతరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లిలో వివరాలు వెల్లడిస్తున్న సీఐ శివరాం

మోత్కూరులో సివిల్ ఆస్పత్రి ఏర్పాటుకు మంత్రి లక్ష్మారెడ్డి హామీ

మోత్కూరు, జనవరి 1: మోత్కూరు, అడ్డగూడూరు, ఆత్మకూరు(ఎం), గుండాల ప్రాంత ప్రజల ఆకాంక్ష, ప్రజాప్రతినిధుల కోరిక మేరకు మండల కేంద్రంలో త్వరలోనే సివిల్ ఆస్పత్రి ఏర్పాటు చేస్తామని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి హామీ ఇచ్చినట్లు సామాజిక సేవాకార్యకర్త, రెడ్‌క్రాస్ సంస్థ రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడు చింతల సత్యనారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతన సంవత్సరం సందర్భంగా పట్టణానికి చెందిన సోమవారం హైదరాబాద్‌లో మంత్రి నివాసంలో ఆయన్ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వినతిపత్రం అందజేశారు. మోత్కూరు పాత తాలూకాలో లక్షా 50 వేల మంది జనాభా ఉన్నారని, 50 కిలోమీటర్ల పరిధిలోపు సివిల్ ఆస్పత్రి లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లామన్నారు. మోత్కూరులో సివిల్ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి మోత్కూరులో సివిల్ ఆస్పత్రి ఏర్పాటు చేయాలని ప్రజా ప్రతినిధుల నుంచి కూడా విజ్ఞప్తులు ఉన్నాయని తెలిపారన్నారు. వచ్చే బడ్జెట్‌లో సివిల్ ఆస్పత్రి ఏర్పాటుకు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారన్నారు. అనంతరం గవర్నర్ నరసింహన్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా డైరెక్టర్ ఆర్.వీరారెడ్డి ఆయన వెంట ఉన్నారు.



మంత్రికి శుభాకాంక్షలు చెబుతున్న సత్యనారాయణరెడ్డి

కారు టైరు పేలి వ్యక్తికి గాయాలు

వలిగొండ, జనవరి1: ప్రమాదవశాత్తు కారు టైరు పేలి వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో సోమవారం జరిగింది. వివరాల ప్రకారం.. అరూర్ గ్రామానికి చెందిన వ్యాపారి కొడితాల నాగరాజు(45) కారులో చెరువుగట్టుకి వెళ్లి వస్తుండగా నర్సయ్యగూడెం సమీపం వద్ద కారు ముందు టైరు పగిలింది. దీంతో కారు పల్టీ కొట్టింది. కారులో ప్రయాణిస్తున్న నాగరాజుకు స్వల్ప గాయాలయ్యాయి. కారు పూర్తిగా ధ్వంసమైంది.

డ్రంకెన్ డ్రైవ్‌లో 55మందిపై కేసు

చౌటుప్పల్ రూరల్, జనవరి1: నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడిపిన 32మందిపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఎస్ఐ మధుసూదన్ తెలిపారు. రాచకొండ పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు ఆదివారం అర్ధరాత్రి వరకు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ఇందులో 16మంది కారు డ్రైవర్లు, 8మంది ద్విచక్ర వాహనదారులు, నలుగురు డీసీఎం డ్రైవర్లు, నలుగురు లారీ డ్రైవర్లు ఉన్నారన్నారు.

భువనగిరి క్రైం, జనవరి1: వేర్వేరు ప్రాంతాల్లో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 23మందిపై కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఎస్ఐ నాగేశ్వర రావు తెలిపారు. అందులో 4 కార్లు, 2ఆటోలు, 17 ద్విచక్ర వాహన డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

తాటిచెట్టుపై నుంచి పడి గీత కార్మికుడికి గాయాలు

భువనగిరి క్రైం, జనవరి1: ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి జారి పడగా ఓ గీతకార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని రాయిగిరి గ్రామంలో సోమవారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయిగిరి గ్రామానికి చెందిన గీత కార్మికుడు జువ్వగాని నర్సింహ రోజువారి మాదిరిగా కల్లు తీయడానికి తాటి చెట్టుఎక్కగా ప్రమాదవశాత్తు జారి కిందపడ్డాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలు అయ్యాయి. చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మోత్కూరు, జనవరి 1: మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి వరకు మేల్కొని ఉండి కేక్ కట్ చేసి పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు బాణాసంచా కాల్చి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. సోమవారం ఉదయం పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. 2017కు వీడ్కోలు, 2018కి స్వాగతమంటూ మహిళలు ఇళ్ల ముందు వాకిళ్లలో రంగవల్లులు తీర్చిదిద్దారు. రామలింగేశ్వర స్వామి ఆలయంలో జరిగిన పూజల్లో ఎంపీపీ ఓర్సు లక్ష్మీ, సర్పంచ్ బయ్యని పిచ్చయ్య, దేవస్థానం కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు, ఎంపీటీసీ జంగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు, జనవరి 1: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. యువత ఆదివారం రాత్రి నుంచి విందులు, వినోదాలతో కేరింతలు కొట్టారు. అర్ధరాత్రి కేక్‌లు కట్ చేసి మిఠాయిలు పంచారు. ఎస్ఐ శివనాగప్రసాద్ అన్ని గ్రామాల్లో గస్తీ ఏర్పాటు చేశారు. మహిళలు తెల్లవారుజాము నుంచే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపే రంగురంగుల ముగ్గులు వేశారు. ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ నూతన శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

అడ్డగూడూరు మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు పొన్నాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ పూలపల్లి జనార్ధన్ రెడ్డి, నాయకులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, రణధీర్‌రెడ్డి తదితరులు సోమవారం స్థానిక ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టీఆర్ఎస్ గెలుపుకు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

అయ్యప్పస్వాములకు ముస్లింల అన్నదానం



మోత్కూరు, జనవరి 1: అయ్యప్ప స్వాములు సోమవారం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఇరుముడి కట్టుకుని శబరిమల బయల్దేరుతున్న సందర్భంగా మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి. మజీద్ అయ్యప్ప స్వాములకు భిక్ష పెట్టి మత సామరస్యాన్ని చాటారు. కార్యక్రమంలో

ఎంపీటీసీ జంగ శ్రీనివాస్, అబ్బయ్య, వాసం శ్రీను, జంగ నర్సయ్య, మహబూబ్‌అలీ, అమీర్, యూసుఫ్, దస్తగిరి, అయ్యప్ప స్వాములు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

బీబీనగర్, భువనగిరి క్రైం, జనవరి1: రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన బీబీనగర్- కొండమడుగు మెట్టు మార్గమధ్యలో హైదరా బాద్-వరంగల్ జాతీయ రహదారిపై మైసమ్మ గుడి సమీపంలో ఆదివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మండలం ఏదుల్లాబాద్ గ్రామానికి చెందిన గుమ్మడి ప్రశాంత్ (20) బైక్ పై బీబీనగర్ మండలం గూడూరు గ్రామానికి వచ్చి తిరిగి వెళ్తుండగా వరంగల్ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాచర్ల సురేష్ కారులో హైదరాబాద్‌కు వెళ్తుండగా వెనక నుంచి బైక్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో ప్రశాంత్‌కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సురేష్ తెలిపారు.

రైతును ఆదుకునేందుకే..

నిరంతర విద్యుత్

- సీఎం వ్యూహం వల్లే విజయం
- మంత్రి జగదీష్‌రెడ్డి

చివ్వేంల, జనవరి 1: అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవడానికే నిరంతర విద్యుత్ ను అందిస్తున్నామని విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం అర్ధ రాత్రి మండల పరిధిలోని కుడకుడ గ్రామ ఆవాసం కోమటికుంటలో వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ ను అం దించడంలో భాగంగా ఓ రైతు వ్యవసాయ మోటార్ స్విచ్ ను ఆన్ చేసి మాట్లాడారు. విద్యుత్ రంగంలో నేడు సాధించిన పురోగతి నాటి ప్రణాళిక ఫలితమే అన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక వ్యూహం వల్లే విద్యుత్ పంపిణీ, ఉత్పత్తి, సబ్‌స్టేషన్ల నిర్వహణలో వినూత్న విధానాలు అవలంబిస్తున్నామన్నారు. ప్రజలకు కోతల్లేని విద్యుత్ ను అందిస్తూనే సాంకేతికతకు ప్రాధాన్యం ఇస్తూ విద్యుత్ వృథా కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. దేశంలోనే వి ద్యుత్ ఉత్పత్తిలో రాష్ట్రాన్ని ముందంజలో ఉంచామని, ఎన్నికల్లో హామీ ఇవ్వకున్నా రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అన్నారు. వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందిస్తామంటే కొందరు ఎద్దేవా చేశారని, నేడు అమలు చేస్తుంటే ఆశ్చర్యపోతున్నారని అన్నారు. అధికారం చేపట్టిన ఆరు నెలల్లోనే కోతలు లేకుడా 24 గంటల విద్యుత్ ను అందించామని ఆయన అన్నారు. రాష్ట్రంలో భవిష్యత్ అవసరాలకు సరిప డా విద్యుత్ ను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు ప్రతి ఒక్కరూ తమ మోటార్ల వద్ద ఆటోమేటిక్ స్టార్టర్లను తొలగించాలని సూచించారు. ప్రతిపక్షాలవి అర్థరహిత ఆరోపణలన్నారు. రాష్ట్రం ఇచ్చిన హామీలనే గాక ఇవ్వని హామీలను కూడా నెరవేరుస్తున్నట్లు తెలిపారు. అనంతరం కుడకుడలోని సమీకృత బాలుర వసతి గృహం లో విద్యార్థుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిందని, వాటిని ప్రతి ఒక్క విద్యార్థి వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ వై.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, డీడీ దయానందరాణి, ఆర్డీవో మోహన్ రావ్, వార్డెన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ .నర్సయ్య, వార్డెన్ సతీష్‌రావ్, మండల పార్టీ అధ్యక్షుడు కొణతం అప్పిరెడ్డి, గొడ్డేటి సైదులు, ఎంపీఎల్ పాల్గొన్నారు.


మోటార్ స్విచ్ ను ఆన్ చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి


ఉత్తమ్‌కు కేక్ తినిపిస్తున్న ఆయన సతీమణి పద్మావతి

కేసీఆర్ బంధువులు..

ఇసుక మాఫియా దొరలు

- తెలంగాణ ఇచ్చింది సోనియమ్మ
- విద్యుత్‌పై టీఆర్‌ఎస్‌ది బోగస్ ప్రచారం
- టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్

హుజూర్‌నగర్, జనవరి 1: కేసీఆర్ బంధువులు ఇసుక మాఫియా దొరలని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఒక దళితుడు ఇసుక ట్రాక్టర్ కింద పడి చనిపోతే దళితులు ఆందోళన చేశారని, దీంతో ఆ దళిత కుటుంబాలను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి చిత్రహింసలకు గురిచేసి, దళితులపై కేసులు పెట్టారని అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని ఫణిగిరి గట్టు వద్ద మామిడి తోటలో హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గాల కాంగ్రెస్ ఆత్మీయ సమ్మేళనంలో ఉత్తమ్ ప్రసంగించారు. నేరెళ్ల సంఘటన సాక్షిగా దళి త వర్గాలను టీఆర్ఎస్ ప్రభుత్వం అవమానించిందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పార్లమెంట్‌లో ప్రకటించిన స్పీకర్ మీరాకుమార్ నేరెళ్లకు వచ్చి బాధితులను పరామర్శిస్తే హేళన చేశారని ధ్వజమెత్తారు. మద్దతు ధర అడిగినందుకు ఖమ్మంలో మిర్చి పండించిన గిరిజన రైతులకు బేడీలు వేసి మానసికంగా క్షోభకు గురిచేశారని ఆరోపించారు. సీఎం బీసీలపై కపట ప్రేమ చూపిస్తున్నారని ఆరోపించారు. బీసీల పట్ల నిజమైన ప్రేమ, చిత్తశుద్ధి ఉంటే జనాభా ప్రకారం ఉద్యోగాల్లో, చట్ట సభల్లో రిజర్వేషన్లు చేయాలని కోరారు. తాము సం పూర్ణ సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. సోనియాగాంధీ ఆత్మబలిదానాలు, సుదీర్ఘ పోరాటం చూసి తెలంగాణా ఇచ్చిందన్నారు. ఇప్పుడు టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి సీట్లో కూర్చొని సింగారించుకుంటూ ఏవో పిచ్చిమాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. 2019లో జరగనున్న ఎన్నికల్లో కేసీఆర్‌కు ఖచ్చితంగా తెలంగాణా ప్రజలు గుణపాఠం చెబుతారన్నారు. కాంగ్రెస్ తెలంగాణాలో భారీ మెజార్టీ సాధించి అధికారం చేపడుతుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ, వరి పంటకు రూ.2వేల మద్దతు ధర, మిర్చికి 10వేలు, పత్తికి 5వేలు, నిరుద్యోగ యువతకు నెలకు 3వేలు కల్పిస్తామన్నారు. సాగర్, శ్రీశైలం, పోచంపాడు లాంటి ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్సేనని, కేసీఆర్ ఏ ప్రాజెక్ట్ కట్టి ఎంత నీరు రైతులకు ఇచ్చారో చెప్పాలన్నారు. ఆదిలాబాద్ ప్రాజెక్ట్ ద్వారా 1200 మెగావాట్లు, భూపాలపల్లి ద్వారా 6 వందల మెగావాట్లు విద్యుత్ ఉత్పత్తి చేశామన్నారు. టీఆర్ఎస్ ఏ ఒక్క విద్యుత్ సంస్థను నిర్మించలేదన్నారు. రైతులకు సరఫరా చేస్తున్న 24 గంటల విద్యుత్ కాంగ్రెస్ పార్టీ ఘనత అన్నారు. టీఆర్ఎస్ నాయకులు ప్రాజెక్టులు, విద్యుత్ సంస్థలు నిర్మించకుండా బోగస్ ప్రచారాలు చేసుకుంటూ మోసం చేస్తున్నారన్నారు. మిష న్ కాకతీయ, మిషన్ భగీరథ, పర్సంటేజీల కోసం కక్కుర్తి పడి పనులు చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్, హరీష్‌రావు, జగదీష్‌రెడ్డి రైతులను, ప్రజలను మోసం చేయడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారన్నారు. ఎన్నికల్లో ఒక లక్ష రుణ మాఫీకే నాలుగు విడతలు అంటూ మోసం చేశారన్నారు. అసలు కట్టిన ప్రభు త్వం వడ్డీ, అపరాధ వడ్డీ కట్టకుండా రైతు సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే పద్మావతి, పీసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రావణ్, పున్న కైలాష్‌నేత మల్లికార్జున్‌రావు, నాగన్న, అమర్‌నాథ్‌రెడ్డి, శ్రీనివాస్‌యాదవ్, లక్ష్మీనారాయణరెడ్డి, నిజాముద్దీన్, హఫీజా, రామారావు, అరుణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, వీరయ్యవర్మ పాల్గొన్నారు.

కుటుంబపాలనను అంతమొందించాలి

- 24గంటల విద్యుత్ తో ప్రయోజనం శూన్యం
- సీఎల్పీ ఉప నేత కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ టౌన్, జనవరి1 : రాష్ట్రంలోని కుటుంబ పాలనను అంతమొందించేందుకు నాయకులు, కార్యకర్తలంతా సిద్ధం కావాలని సీఎల్పీ ఉపనేత కోమటిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆయన జిల్లాకేంద్రంలోని స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నిరుద్యోగుల నుంచి విద్యార్థులు, దళితులు, రైతులందరినీ అన్ని రకాలుగా సీఎం కేసీఆర్ మోసం చేశాడని విమర్శించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నిరంతర విద్యుత్‌తో భూస్వాములకే మేలు తప్ప సన్న, చిన్నకారు రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఓ వైపు 5గంటల కరెంటు ఇచ్చేందుకే ఇబ్బందిగా ఉందంటూ విద్యుత్ శాఖాధికారులు పేర్కొంటుంటే సీఎం కేసీఆర్ వాటినేవీ పట్టించుకోకుండా మూర్ఖుడిలా వ్యవహరిస్తున్నాడని విమర్శించారు. వాస్తవానికి వ్యవసాయ రంగానికి 6నుంచి 10గంటల నాణ్యమైన విద్యుత్ సరిపోతుందని, అలాగాకుండా 24గంటల కరెంటు అమలు చేస్తే భూగర్భ జలాలు అడుగంటి రైతుల పంట పొలాలు ఎండిపోయే ప్రమాదముందన్నారు. 24గంటల కరెంటు అమలుకు నల్లగొండను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినప్పుడే ఈ విషయాన్ని తెలిపామన్నారు. 24 గంటల కరెంటును వ్యతిరేకిస్తూ అవసరమైతే పోరాడుతానన్నారు. 20ఏళ్లుగా నియోజక ప్రజలు ఎంతో నమ్మకంగా తనను గెలిపిస్తున్నారని, ఏనాడూ తాను ఎవరినీ పల్లెత్తు మాట అనలేదన్నారు. ప్రస్తుతం కొందరు తమకు తాముగా నాయకులుగా భావిస్తూ తనపై దుష్ప్రచారం చేస్తున్నారని, వాటిని ప్రజలెవరూ నమ్మరన్నారు. ఈ సంవత్సరం చాలా ముఖ్యమైనందున పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, బొడ్డుపల్లి శ్రీనివాస్, ధనలక్ష్మి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కేవీఆర్

భువనగిరి, మునుగోడు నియోజకవర్గాల ఇన్‌చార్జీలను గుర్తించం

- ఎమ్మెల్సీ కోమటిరెడ్డి

యాదాద్రి, జనవరి1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో ఆయా నియోజకవర్గాల్లో పోటీచేసిన అభ్యర్థులే నియోజకవర్గ ఇన్‌చార్జులుగా ఉంటారని, భువనగిరి, మునుగోడు నియోజకవర్గాల్లో టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇన్‌చార్జీలను మార్పు చేసి నియమించిన వారిని తాము గుర్తించబోమని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రకటించారు. ఆ ఇన్‌చార్జుల వెంట కార్యకర్తలు తిరగాల్సిన అవసరం లేదని సూచించారు. సోమవారం ఆయన భువనగిరి రహదారి బంగ్లాలో విలేఖరులతో మాట్లాడుతూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పార్టీ భాధ్యతలు తనవేనన్నారు. ఏప్రిల్ మాసం వరకు ఈ నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులను ప్రకటించి అన్ని స్థానాలను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ భువనగిరి పార్లమెంట్ పరిధిలో గ్రూపులను పేరేపిస్తున్నాడని ఆరోపించారు. గత ఎన్నికలల్లో బలహీనమైన అభ్యర్థుల కారణంగానే పార్టీ ఓటమి చెందిందన్నారు. ఆలేరు నియోజకవర్గంలో భూకబ్జా, ఫోర్జరీ కేసులు గల వారికి టికెట్ ఇవ్వవద్దని, ఆ స్థానంలో మరో బీసీ అభ్యర్థిని అభ్యర్థిగా పోటీ చేయించాలన్నారు. తమకు రాష్ట్ర పార్టీ నాయకత్వ భాధ్యతలు అప్పగిస్తే, టీఆర్ఎస్‌ను గద్దె దించి కాంగ్రెస్‌ను అదికారంలోకి తెస్తామన్నారు. నయీం నుంచి స్వాధీనం చేసుకున్న రూ.2వేల కోట్ల నగదు, 20వేల కోట్ల ఆస్తులపై సీఎం కేసీఆర్ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. నయీం బాధితులను ఆదుకోవాలని డిమాండ్‌చేశారు. 24గంటల విద్యుత్ తో ప్రయోజనం శూన్యమని విమర్శిం చారు. యాదాద్రి తరహాలో నిమ్స్‌ను అభివృద్ధి చేయాలని డిమాండ్‌చేశారు.


మాట్లాడుతున్న రాజగోపాల్‌రెడ్డి

ఇన్ఫర్మేషన్ పాయింట్

పల్లెపల్లెకూ టీడీపీ పరిశీలకుల నియామకం

హైదరాబాద్, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 18 నుంచి నిర్వహించే పల్లెపల్లెకు తెలుగుదేశం కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకుగాను 17 పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకులను టీడీపీ-టీఎస్ అధ్యక్షుడు ఎల్.రమణ నియమించారని పార్టీ కార్యక్రమాల కమిటీ కన్వీనర్ జి.బుచ్చిలింగం సోమవారం తెలిపారు. అలాగే, ప్రతీ రెండు పార్లమెంటు నియోజకవర్గాలకు ఒక నాయకుడిని సమన్వయకర్తగా నియమించారని పేర్కొన్నారు. ఆదిలాబాద్ పార్లమెంటు స్థానానికి టి.వీరేందర్‌గౌడ్, పెద్దపల్లి- బి.ఎన్.రెడ్డి, కరీంనగర్- వంగాల స్వామిగౌడ్, నిజామాబాద్- బొల్లం మల్లయ్యయాదవ్, జహీరాబాద్-ఎం.అవంర్‌నాథ్‌బాబు, మెదక్- కొత్తకోట దయాకర్‌రెడ్డి, మల్కాజ్‌గిరి- ఇ.పెద్దిరెడ్డి, సికింద్రాబాద్- రావుల చంద్రశేఖర్‌రెడ్డి, హైదరాబాద్- అలీ మస్కతీ, చేవెళ్ల- అరవింద్‌కుమార్ గౌడ్, మహబూబ్‌నగర్- గరికపాటి మోహన్‌రావు, నాగర్‌కర్నూలు- బక్కని నర్సింహులు, నల్లగొండ- రేవూరి ప్రకాశ్‌రెడ్డి, భువనగిరి- చాడ సురేశ్‌రెడ్డి, వరంగల్- సండ్ర వెంకట వీరయ్య, మహబూబాబాద్- లక్ష్మణ్‌నాయక్ రమావత్, ఖమ్మం- సామా భూపాల్‌రెడ్డిలను పరిశీలకులుగా నియ మించారు. సమన్వయకర్తలుగా నల్లగొండ- బక్కని నర్సింహులు, భువనగిరి, వరంగల్- ఎన్.నర్సిరెడ్డిని నియమించారు.

అధికార పార్టీ కంటే..

సొంత పార్టీపైనే విమర్శలా..

- టీపీసీసీని గౌరవించాలి..
- కాంగ్రెస్ భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి అనిల్ కుమార్‌రెడ్డి


మాట్లాడుతున్న అనిల్‌కుమార్‌రెడ్డి

యాదాద్రి, జనవరి1 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ నుంచి భువనగిరి మాజీ ఎంపీగా, ప్రస్తతం ఎమ్మెల్సీగా బాధ్యతలు నిర్వహిస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అధికార టీఆర్ఎస్‌కంటే సొంతపార్టీపై ఎక్కువగా విమర్శలు చేయడం శోచనీయమని కాంగ్రెస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఐక్యంగా పార్టీ పటిష్టానికి యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ కార్యకర్తలను ఆయన అయోమయానికి గురిచేయొద్దని సూచించారు. సోమవారం ఆయన భువనగిరి రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ ఎవరిని అభ్యర్థులుగా పెట్టినా.. చివరకు కోమటిరెడ్డి అయినా ఆయన గెలుపుకోసం కష్టపడుతామని చెప్పారు. మొదట ఆయన అధిష్టానం నియమించిన టీపీసీసీని గౌరవించడం నేర్చుకోవాలన్నారు. తాము జాతీయ కమిటీ ఆదేశాల మేరకు టీపీసీసీ నిమించిన ఇన్‌చార్జీలుగా నియోజకవర్గంలో పని చేస్తున్నామన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇక్కడ గ్రూపులను ప్రేరేపిస్తున్నారని కోమటిరెడ్డి చేస్తున్న విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు.

సమాచారం



● యాదాద్రి

ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహానివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం** :4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.



● సాగర్

నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం: 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 542.20 (అడుగులు)
(192.94 టీఎంసీలు)

నీటి విడుదల

ఎడమ కాల్వ : 7029 క్యూసెక్కులు
కుడి కాల్వ : 9540 క్యూసెక్కులు
జలవిద్యుత్ కేంద్రం: 89 క్యూసెక్కులు
ఎస్ఎల్‌బీసీ : 2200 క్యూసెక్కులు
రివర్స్ పంపింగ్ : 8178 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 27122 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 5077 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం: 869.90అడుగులు



● మూసీ

నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 645 అడుగులు
ఇన్‌ఫ్లో : 20 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 655 క్యూసెక్కులు



● పులిచింతల

పూర్తిస్థాయి నిల్వ: 45.7 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 5.80 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 628 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 3619 క్యూసెక్కులు



● శాలిగౌరారం

శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 21 అడుగులు కాగా, 18 అడుగులుగా నమోదైంది.

యాదాద్రి నారసింహుడికి
కాసుల వర్షం


యాదాద్రి తిరువీధుల్లో భక్తుల రద్దీ (ఫైల్)

- గత ఏడాది కంటే రూ. 24.57 కోట్లు అధికం..
- 2017లో రూ.108. 88 కోట్లు.. 2016లో రూ.84.31 కోట్లు
- స్వామివారు బాలాలయంలో కొలువైనా.. తగ్గని భక్తుల రాక..

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం స్వయంభూ యాదగిరిగుట్ట లక్ష్మీనారసింహ స్వామి ఆలయాన్ని ఈ ఏడాది భక్తుల నుంచి కాసుల వర్షం కురిసింది.. ఆలయం విస్తరణ.. పునర్నిర్మాణం పనులు కొనసాగుతున్నందున స్వామివారి బాలాలయంలోనే కొలువై భక్తులకు దర్శనమిస్తున్నా.. యాదాద్రి కొండపై దర్శన, పూజా, వసతి సదుపాయాలు సక్రమంగా అందుబాటులో లేక తీవ్ర అసౌకర్యాలు ఉన్నప్పటికీ.. దేశనలుమూలల నుంచి భక్తుల రాక ఏమాత్రం తగ్గలేదు.. స్వామివారిపై అచంచల భక్తి విశ్వాసాల కారణంగా ఏటికి ఏటు పోటెత్తుతున్న భక్త జనం.. స్వామివారి సన్నిధిలో జరిపించుకునే పూజా కైంకర్యాలు.. ఇతర సేవలతో స్వామివారి ఆదాయం ఘనణీయంగా పెరుగుతోంది.. తిరుమల స్థాయిలో ప్రపంచ స్థాయి ఆధ్మాత్మిక పర్యాటక కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.1000 కోట్లతో అభివృద్ధి ప్రణాళికలు అమలు జరుగుతున్న తరుణంలో స్వామివారికి భక్తుల నుంచి కూడా ఆదాయం పెరుగుదల ఆలయ వర్గాలతో పాటు స్వామివారి భక్తుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమైతున్నాయి.

స్వామి సాలీన ఆదాయం రూ.108.88 కోట్లు

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామివారికి ఈ ఏడాది 108.88 కోట్ల వార్షిక ఆదాయం సమకూరింది. 2017 జనవరి నుంచి 31 వతేదీ వరకు స్వామివారి సన్నిధిలో జరిగే వివిధ పూజా కైంకర్యాలు, ప్రసాదాల విక్రయం, స్వామివారి దర్శన రుసుములు, హుండీల్లో కానుకలతో పాటు వసతి సదుపాయాలు, అద్దెలు ద్వారా రూ.108 కోట్ల 88లక్షల 59వేల 313 ఆదాయం సమకూరింది. ఇది గత ఏడాది కంటే రూ.24,57,38,453 అధికం.. 2016 జనవరి నుంచి డిసెంబరు వరకు సంవత్సర కాలంలో స్వామికి వచ్చిన ఆదాయం రూ.84కోట్ల 31లక్షల 20వేల 860 మాత్రమే. ఈ ఏడాది స్వామివారికి గత ఏడాది కంటే ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.1కోటి 39లక్షల 25వేల 670, వ్రత పూజల ద్వారా రూ.34లక్షల81వేలు, ప్రత్యేక దర్శనాల ద్వారా రూ.60 లక్షల 40వేల 300, భక్తులు తలనీలాలు సమర్పించే కల్యాణ కట్ట ద్వారా రూ.21,95,620 అధిక రాబడి వచ్చింది. అదే విధంగా ఇతర ఆదాయ పద్దుల కింద గత ఏడాది కంటే రూ.22కోట్ల40లక్షల80వేల262 అధికం ఆదాయం సమకూరింది. ఇదిలా ఉండగా.. వసతి గదుల అద్దెల ద్వారా రూ.16,65,526 రాబడి తగ్గింది. కొండపై వసతి గదులు కూల్చివేసిన కారణంగా ఈ ఆదాయం తగ్గిందని ఆలయ అధికారులు తెలిపారు. అదే విధంగా స్వామివారికి భక్తులు సమర్పించే హుండీ కానుకల్లో కూడా గత ఏడాది కంటే రూ.28లక్షల43వేల855 ఆదాయం తగ్గింది. బాలాలయంలో భక్తుల రాక పెరిగినప్పటికీ.. హుండీల్లో కానుకలు సమర్పించడానికి అనువుగా లేకపోవడం, ఇరుకైన క్యూలైన్లు, మండపం కారణంగా హుండీల్లో కానుకలు తగ్గడానికి కారణంగా అధికారులు భావిస్తున్నారు.

బాలాలయ దర్శనమైనా..

తెలంగాణలోనే అతిపెద్ద పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం పునర్నిర్మాణం జరుగుతున్నందున స్వామివారు దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నా.. భక్తుల రాకమాత్రం తగ్గలేదు. 2016 ఏప్రిల్ మాసంలో స్వామివారి దర్శన మూర్తులను గర్భాలయం నుంచి శాస్త్రోక్తంగా బాలాలయంలో ప్రతిష్ఠించారు. బాలాలయం స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల సంఖ్య తగ్గుతుందని భావించారు. అయితే ఆలయవర్గాల అంచనాలు తలకిందులు చేస్తూ స్వామివారిని దర్శించే భక్తుల సంఖ్య ఏడాదికి ఏడాదికి పెరుగుతోంది. కోరిన కోరికలు తీర్చే భక్తులు కొంగుబంగారంగా కొలిచే యాదాద్రి నారసింహుడి సన్నిధికి భక్తుల తాకిడి పెరుగుతోంది. యాదాద్రి కొండపైగల మహిమాన్విత క్షేత్రం పునర్నిర్మాణ, విస్తరణ పనులతో పాటు తిరుమల స్థాయిలో శిల్పకళాశోభితంగా తిరుమల స్థాయిలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. అయితే దాదాపు రూ.1000 కోట్లతో ఆలయ పునర్నిర్మాణ పనులు పూర్తయితే ఆలయానికి మరింత శోభతో పాటు భక్తుల రద్దీకూడా పెరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ఆలయ వర్గాలు భావిస్తున్నాయి.

యదాద్రి నారసింహుడి వార్షిక ఆదాయ వివరాలు

ఆదాయ విభాగం	2017 ఆదాయం	2016 ఆదాయం
ప్రధాన బుకింగ్	2,95,10,462	2,89,26,041
ప్రత్యేక దర్శనాలు	5,75,48,450	5,15,08,150
వ్రత పూజలు	3,24,98,500	2,90,17,500
గదుల విచారణ	2,30,03,813	2,46,69,339
ప్రసాదాల విక్రయం	17,10,45,445	15,71,19,775
కల్యాణ కట్ట	1,02,97,290	81,01,670
శాశ్వత పూజలు	61,87,034	62,46,472
హుండీల కానుకలు	10,62,15,629	10,90,59,484
ఇతరత్రా ఆదాయ పద్దులు	65,25,52,691	42,84,72,429
మొత్తం	108,88,59,313	84,31,20,860

చిన్నికృష్ణుడిగా యాదాద్రి నృసింహుడు

- నాలుగో రోజుకు అధ్యయనోత్సవాలు
- నేత్రపర్వంగా నవనీత కృష్ణాలంకార సేవ
- రాత్రికి కాళీయమర్ధనుడిగా దర్శనం


చిన్ని కృష్ణాలంకార సేవలో లక్ష్మీనృసింహుడు

యాదాద్రి టౌన్, జనవరి 1 : యాదాద్రి లక్ష్మీనృసింహుడి సన్నిధిలో అత్యంత వైభోవపేతంగా అధ్యయనోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం అధ్యయనోత్సవాల్లో భాగంగా లక్ష్మీనారసింహుడిని నవనీత కృష్ణాలంకారంలో (వెన్న కృష్ణుడు) అలంకరించి ఆలయంలో ఊరేగించారు. అలంకార సేవ, ఆళ్వార్ల సేవకు అర్చకులు ప్రత్యేక పూజలు జరిపారు. రుత్వికులు, అర్చక బృందం వేద పఠన, ప్రబంధ పారాయణం జరిపారు. ధర్మ సంస్థాపనకు భువిపైన శ్రీమన్నారాయణుడు దశావతారాల్లో లోక కల్యాణం జరిపారు. దశావతారాల్లో శ్రీ కృష్ణాలంకారం ఎంతో ప్రతిష్టమైనది, కృష్ణుడి నవనీత లీలల్లో వెన్న కృష్ణుడు (చిన్ని కృష్ణుడి లీలలు) అలంకారం అనన్యమైనది. వెన్నను తొమ్మిది దశల్లో తయారు చేస్తారని, మానవుడు తన తొమ్మిదో దశ దాటిన తర్వాత భగవానుడి అనుగ్రహాన్ని పొందుతాడని, మానవుడిలోని అహంకార మమకారాలను తొలగించి కొత్తదనాన్ని అందించే శ్రీకృష్ణ భగవానుడిని బాల సింహంగా భక్తులు ఈ అధ్యయనోత్సవాల్లో దర్శించాలని ఆచార్యులు అలంకార విశిష్టతను వివరించారు. సాయంత్రం స్వామివారిని కాళీయమర్ధన అలంకారంలో అలంకరించి ప్రత్యేక పూజలు జరిపారు. బాలాలయంలో అలంకారసేవను ఊరేగించగా భక్తులు దర్శించుకున్నారు. నందవ్రజంలో పశుక్షాదులను, ప్రకృతిమండలాన్ని హింసిస్తున్న కాళీయుడనే విష సర్పం గర్వాన్ని అణిచి విషనాగుపై తాండవ నృత్యం చేసాడని, భగవానుడికి శిక్షించడమే కాక రక్షించడమే శరణాగతిని చూపుతున్నదని ఆచార్యులు వివరించారు. ఈ విశేష పూజా పర్వాలను దేవస్థాన స్థానాచార్యులు సందుగుల రాఘవాచార్యులు, ప్రధానార్చకులు నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, కారంపూడి నర్సింహాచార్యులు అర్చక బృందం, వేద పండితులు, రుత్వికులు ఆగమశాస్త్రరీతిలో నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త బి.నర్సింహమూర్తి, ఈవో ఎన్.గీతారెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

జనవరి 1న గతేడాది కన్నా 5.27లక్షలు అధిక ఆదాయం

యాదాద్రీశుడికి గతేడాది నిత్య ఆదాయం జనవరి 1 నిత్య ఆదాయం కన్నా ఈ సంవత్సరం జనవరి 1న నిత్య ఆదాయం అధికంగా సమకూరింది. గతేడాది రూ. 28,14,677 రాగా ఈ సంవత్సరం జనవరి 1న ఒక్క రోజే రూ. 33,40, 414 ఆదాయం సమకూరింది. గతేడాది కన్నా రూ. 5,27,739 రూపాయల ఆదాయం అధికంగా స్వామి వారి ఖజానాకు చేరింది. అయితే ఈ సంవత్సరం స్వామి సన్నిధిలో అధ్యయనోత్సవాలు కొనసాగుతుండడంతో నిత్య కల్యాణాలు, సుదర్శన హోమాలు రద్దు చేశారు. అయినప్పటికీ భక్తులు అధిక సంఖ్యలో రావడం, స్వామివారి ప్రసాదాల రుసుములు పెంచడంతో ఈ సంవత్సరం అధికంగా స్వామి వారికి ఆదాయం సమకూరింది.


కొలనుపాకలో కమలాదేవి స్మారక స్తూపానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

ఆరుట్ల దంపతుల సాయుధ పోరాట చరిత్రను
పాఠ్యాంశంలో చేర్చాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

ఆలేరు, జనవరి 1 : నిజాం నవాబు సాగించిన నిరంకుశ పాలనను ఎదురించి తెలంగాణ ప్రాంత ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణకు రైతాంగ సాయుధపోరాటం చేపట్టిన సాయుధపోరాట యోధులు ఆరుట్ల రామచంద్రారెడ్డి కమలాదేవి దంపతుల పోరాట చరిత్రను నేటి తరం యువతకు అందించేందుకు పాఠ్యాంశాల్లో చేర్చాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ప్రభుత్వాన్ని కోరారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో సోమవారం సీపీఐ ఆధ్వర్యంలో జరిగిన వీరనారి అగ్నిపుష్పం ఆరుట్ల కమలాదేవి 17వ వర్ధంతిలో ఆయన మాట్లాడారు. సీపీఐ గ్రామశాఖ కార్యదర్శి సొంటెం సోములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆరుట్ల కమలాదేవి స్మారక ఫౌండేషన్X వ్యవస్థాపకులు ఆరుట్ల సుశీలాదేవి, సీపీఐ జిల్లా నాయకులు అయిలి సత్తయ్య, బొలగాని సత్యనారాయణ, కొల్లూరి రాజయ్య, మండల కార్యదర్శులు చెక్క వెంకటేశ్X , శ్రీధర్, మాణిక్యం పాల్గొన్నారు.

కలిసికట్టుగా ప్రజల అభీష్టాలను నెరవేర్చాలి

» నూతన సంవత్సర వేడుకల్లో కలెక్టర్ అనితా రామచంద్రన్

యాదాద్రి, జనవరి 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని అధికారులు, వివిధశాఖల ఉద్యోగులు కలిసికట్టుగా ప్రభుత్వ లక్ష్యాన్ని, ప్రజల అభీష్టాలను నెరవేర్చాలని కలెక్టర్ అనితారామచంద్రన్ కోరారు. సోమవారం ఆమె భువనగిరి కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా అధికారులతో కలిసి నూతన సంవత్సర కేక్‌ను కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమస్థానంలో నిలపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. భూరికార్డుల శుద్ధీకరణ, గొర్రెల పంపిణీ పథకాలను విజయవంతంగా అమలు చేసినందుకు అధికారులను అభినందించారు. జేసీ నుంచి వీఆర్‌ఏ వరకు సమష్టి కృషితోనే ఇది సాధ్యమైం దని పేర్కొన్నారు. మిషన్ భగీరథ తుది దశకు చేరుకుందని, కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ శాఖ అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో జేసీ రవినాయక్, డీఆర్వో మహేందర్‌రెడ్డి, భువనగిరి ఆర్డీవో భూపాల్‌రెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో సూరజ్‌కుమార్, టీఎన్జీవో రాష్ట్ర సహాధ్యక్షుడు మందడి ఉపేందర్‌రెడ్డి, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు జగన్ తదితరులు పాల్గొన్నారు.


2018 క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ అనితా రామచంద్రన్


కలెక్టరేట్‌లో జరిగిన నూతన సంవత్సర వేడుకలకు హాజరైన జిల్లా అధికారులు

ప్రజలకు అందుబాటులో ఉండాలి

భువనగిరిరూరల్: క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని తహసీల్దార్‌లకు కలెక్టర్ అనితారామచంద్రన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో తహసీల్దార్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2018 క్యాలెండర్‌ను జేసీ రవినాయక్, డీఆర్వో మహేందర్‌రెడ్డిలతో కలిసి ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో భువనగిరి, చౌటుప్పల్ ఆర్డీవోలు ఎంవీ భూపాల్‌రెడ్డి, సూరజ్‌కుమార్, తహసీల్దార్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కొప్పుల వెంకట్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్‌రెడ్డి, కలెక్టరేట్ ఏవో నాగేశ్వరచారి, నాయకులు నర్సింహులు, విజయకుమారి, జ్యోతి, నాగలక్ష్మి, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వివిధ ఉద్యోగ సంఘాల బాధ్యులు సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అనితారామచంద్రన్‌ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జేసీ రవినాయక్, ఆర్డీవోలు భూపాల్‌రెడ్డి, సూరజ్‌కుమార్, టీఎన్జీవో రాష్ట్ర సహాధ్యక్షుడు మందడి ఉపేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు జగన్ , టీజీవో జిల్లా అధ్యక్షుడు వెంకటేశం, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, రెవెన్యూ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు భగన్ , వీఆర్వోల సంఘం రాష్ట్ర నాయకుడు హరికిషన్ రావు పాల్గొన్నారు.

పాకిస్థాన్ జాతీయ జెండా దహనం

భువనగిరిటౌన్, జనవరి 1: నూతన సంవత్సరం మొదటి రోజున భారత సైన్యంపై తీవ్రవాదులు దాడిచేసి హతమార్చడాన్ని నిరసిస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో ఆదివారం భువనగిరిలో పాకిస్థాన్ జాతీయ జెండాను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాయ దశరథ మాట్లాడుతూ పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులే భారత సైన్యంపై దాడి చేశారని ఆరోపించారు. పాకిస్థాన్ చర్యలను ప్రతి భారతీయుడు వ్యతిరేకించాలని కోరారు.

కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు నీలం రమేష్, కోళ్ల భిక్షపతి, బీజేవైఎం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు యాట వెంకటేశ్ , వాసం నర్సింగ్‌రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నపురం శ్రీశైలం, నాయకులు బలరాం, సీహెచ్ శ్రీధర్, నర్సింహారావు, రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.


పాకిస్థాన్ జాతీయ జెండాను దహనం చేస్తున్న బీజేవైఎం కార్యకర్తలు



గూడూరు టోల్‌ప్లాజా వద్ద భారీగా నిలిచిన వాహనాలు

గూడూరు టోల్‌ప్లాజా వద్ద ట్రాఫిక్ జామ్

బీబీనగర్, జనవరి 1: బీబీనగర్ మండలం గూడూరు టోల్‌ప్లాజా వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. సోమవారం న్యూఇయర్ వేడుకల సందర్భంగా హైదరాబాద్ నగరంతో పాటు అనేక ప్రాంతాల నుంచి ప్రజలు వందలాది వాహనాల్లో యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు భారీగా తరలివెళ్లారు. దీంతో ఉదయం యాదాద్రికి వెళ్లేటప్పుడు, సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల వరకు తిరుగు ప్రయాణంలో టోల్‌ప్లాజా వద్ద వాహనాలు బారులుతీరాయి. టోల్ కోసం వసూలు ఆలస్యమవుతుండటంతో ట్రాఫిక్‌జాం అయింది. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

పద్మశ్రీ మల్లేశంకు సన్మానం

ఆలేరు, జనవరి 1: గ్రామీణ శాస్త్రవేత్త ఆసు యంత్రం సృష్టికర్త పద్మశ్రీ చింతకింది మల్లేశంను మండలంలోని శారాజీపేట గ్రామ పంచాయతీ పాలకవర్గం సోమవారం ఘనంగా సన్మానించారు. మల్లేశం స్వగ్రామం శారాజీపేట కావడంతో పంచాయతీ పాలకవర్గం నూతన సంవత్సరం మొదటిరోజున పంచాయతీ భవనంలో ఆయన్ను సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం కేక్‌ను కట్ చేసి అందరికీ పంపిణీ చేసి మాట్లాడారు. ఆసు యంత్రాన్ని సృష్టించి పద్మశ్రీ అవార్డును అందుకొని గ్రామ ప్రతిష్ఠను దేశానికి తెలియజేశారని కొనియాడారు. ఆయన కొత్త కొత్త పరికరాలు కనిపెట్టాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరం మొదటి రోజున ఆయన్ను సన్మానించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. గ్రామస్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బెంజారం రజని, ఎంపీటీసీ రచ్చ కావ్యశ్రీ, ఉపసర్పంచ్ జోగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బెంజారం రవి, పుర ప్రముఖులు రచ్చ రాంనర్సయ్య, కడారి బాలయ్య, అశోక్, మహేందర్‌తో పాటు పలువురు వార్డుసభ్యులు పాల్గొన్నారు.



శారాజీపేటలో మల్లేశంను సన్మానిస్తున్న పంచాయతీ పాలకవర్గం

సంక్షిప్తం


ప్రవచనం చేస్తున్న రమణానందమహర్షి

ఆధ్యాత్మికతతోనే ప్రశాంత జీవితం

సిద్ధగురు రమణానంద మహర్షి

భువనగిరిరూరల్, జనవరి 1: ఆధ్యాత్మికతతోనే ప్రశాంతమైన జీవనం గడపవచ్చనని సిద్ధగురు రమణానంద మహర్షి భక్తులకు ఉద్బోధించారు. సోమవారం మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులోని శివశక్తి అనుగ్రహపీఠంలో షిర్డీసాయి శతాబ్ది మహోత్సవాలను పురస్కరించుకుని హోమపూజ, ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధగురు మాట్లాడుతూ ఆధ్యాత్మిక జీవితం అంటే మనస్సును, బుద్ధిని నిర్మలంగా కడిగిన అద్దంగా ఉంచుకోవడమేనని అన్నారు. దీనినే మనోసిద్ధి అంటారని పేర్కొన్నారు. పూజలు, అభిషేకాలు, పారాయణాలు, మనోసిద్ధి కోసం చేపట్టాలన్నారు. ఆంగ్ల నూతన సంవత్సరంలో ప్రజలందరికీ శుభాలు జరగాలని, దేశం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాత విజయలక్ష్మి, భవాని, శివాని, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


హాజరైన భక్తులు

గడ్డివాము దగ్ధం

భువనగిరిరూరల్, జనవరి 1: భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో ప్రమాదవశాత్తు నిప్పంటుకొని గడ్డివాము దగ్ధమైంది. ఈ సంఘటన ఆదివారం అర్ధరాత్రి జరిగింది. గ్రామానికి చెందిన రైతు జనగాము స్వామి పశుగ్రాసం కోసం రూ.30వేలు వెచ్చించి గడ్డి కొనుగోలు చేసి తన ఇంటి వద్ద భద్రపరుచుకున్నాడు. ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డివాము దగ్ధమైంది. నిరుపేద రైతు కుటుంబానికి ఆదుకోవాలని సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ పాండు ప్రభుత్వాన్ని కోరారు.

గుట్టలో డయల్ యువర్ డీఎం

యాదాద్రి రూరల్, జనవరి 1: ఆర్టీసీ డిపో పరిధిలోని ప్రయాణికుల ఇబ్బందులు, సమస్యలు, సలహాలు, సూచనలు ఫిర్యాదు చేయడానికి మంగళవారం ఉదయం 11 గంటలకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు డిపో డీఎం టి.కిషన్‌రావు తెలిపారు. సోమవారం గుట్టలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫిర్యాదు చేయాలనుకునేవారు 9959226310 నెంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

సంతోషాల స్వాగతం 2018

విహారం - వినోదం



భువనగిరి ఖిల్లాపై పర్యాటకుల సందడి



నల్లగొండలోని వైఎస్సార్ పార్కులో...



నల్లగొండలో పోలీసుల తనిఖీలు



సూర్యాపేటలో నూతన సంవత్సర వేడుకల్లో మహిళలు



మిర్యాలగూడలోని కైరళి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు



నల్లగొండలోని వైఎస్సార్ పార్కులో..

సూర్యాపేటలోని వేంకటేశ్వరాలయంలో

భగవంతుడి సన్నిధిలో...



యాదగిరిగుట్టపై క్యూలైన్‌లో భక్తుల రద్దీ



నార్కట్‌పల్లిలోని చెర్వుగట్టు ఆలయంలో..



భువనగిరి రేణుకా ఎల్లమ్మ ఆలయంలో..



నల్లగొండలోని రామాలయంలో భక్తుల రద్దీ



సూర్యాపేటలోని వేంకటేశ్వరాలయంలో...

Jitu Rai is associated with which sports?

General Awareness

1. The 105th Indian Science Congress (18-22 March 2018) will be held in…
1) Jammu 2) Mumbai 3) Mysore
4) Tirupati 5) Imphal

2. The 78th session of Indian History Congress (28-30 December 2017) was held in…
1) S.V.University, Tirupati
2) Osmania University, Hyderabad
3) Jadavpur University, Kolkata
4) Anna University, Chennai
5) None of the above

3. Who has won the World Rapid Chess Championship-2017 by defeating Russia's Vladimir Fedoseev in Riyadh, Saudi Arabia on December 28, 2017?
1) Magnus Carlsen
2) Vladimir Kramnik
3) Fabiano Caruana
4) Viswanathan Anand
5) None of the above

4. Who is the new President of Liberia?
1) Ellen Johnson Sirleaf
2) George Weah
3) Emmerson Mnangagwa
4) Muhammadu Buhari
5) Jacob Zuma

5. Who is the Deputy Chief Minister of Gujarat?
1) Manish Sisodia
2) Nirmal Kumar Singh
3) Sushil Kumar Modi
4) Keshav Prasad Maurya
5) Nitinbhai Patel

6. Name the founder and executive chairman of the world Economic Forum (WEF)?
1) Antonio Guterres
2) Jim Yong Kim
3) Christine Lagarde
4) Roberto Azevedo
5) Klaus Schwab

7. Which of the following state got the maximum compensation to make up for revenue loss on account of Goods and Service Tax (GST) implementation?
1) Andhra Pradesh 2) Telangana
3) Karnataka 4) Tamil Nadu 5) Kerala

8. Real Madrid player Cristiano Ronaldo has bagged the Globe Soccer's Best Player for the second year in a row. He hails from which country?
1) Switzerland 2) Argentina 3) Brazil
4) Portugal 5) Germany

9. Who has been named PETA's Person of the Year by animal rights organization People for Ethical Treatment of Animals?
1) Priyanka Chopra
2) Deepika Padukone
3) Anushka Sharma
4) Parineeti Chopra
5) None of the above

10. 25th National Children's Science Congress (27-31 December 2017) was held in…
1) Ahmedabad, Gujarat
2) Mumbai, Maharashtra
3) Jaipur, Rajasthan
4) Bhopal, Madhya Pradesh
5) None of the above

11. Who is the next Secretary General of Amnesty International and will succeed Salil Shetty, who currently serves as Secretary General since 2010?
1) Kumi Naidoo (South Africa)
2) Takehiko Nakao (Japan)
3) Jin Liqun (china)
4) K.V.Kamath (India)
5) None of the above

12. Who is the new President of the Indian Council of Cultural Relations (ICCR)?
1) Vinay Sahasrabuddhe
2) Banwarilal Purohit 3) Vajubhai Vala
4) P. Sathasivam 5) C.Vidyasagar Rao

13. Jitu Rai is associated with which sports?
1) Badminton 2) Hockey 3) Cricket
4) Tennis 5) None of the above

14. Which of the following countries is NOT a member countries of BIMSTEC?
1) India 2) Nepal 3) China
4) Myanmar 5) Bhutan

15. Who was appointed as Joint Secretary in Prime Minister's Economic Advisory Council (PMEAC)?
1) Bibek Debroy 2) Rajiv Kumar
3) N.K.Singh 4) Sumita Misra
5) None of these

FOR ALL COMPETITIVE EXAMS



16. Which of the following country is the biggest producer, as well as the largest consumer and importer of pulses?
1) China 2) India 3) Brazil
4) Russia 5) None of the above

17. Who is Jai Ram Thakur?
1) The Chief Minister of Gujarat
2) The Chief Minister of Jharkhand
3) The Chief Minister of Haryana
4) The Chief Minister of Assam
5) The Chief Minister of Himachal Pradesh

18. Who is the author book "Age of Anger: A History of the Present"?
1) Salman Rushdie 2) Arundhati Roy
3) Vikram Seth 4) Pankaj Mishra
5) None of the above

19. Which of the following is NOT one of the official languages of United Nations?
1) English 2) Chinese 3) Hindi
4) French 5) Russian

20. In OPEC, E stands for…
1) Economic 2) Energy 3) Exporting
4) Essential 5) None of the above

21. Which country uses "Baht" as its currency?
1) Japan 2) Thailand 3) South Korea
4) Malaysia 5) None of the above

22. Which of the following is related to Chess?
1) ATP Rankings 2) FIFA Rankings
3) ICC Rankings 4) FIDE Rankings
5) None of the above

23. Who is Thomas Bach?
1) The President of ICC
2) The President of FIFA
3) The President of IOC
4) The President of FIH
5) The President of FIDE

24. Find the incorrect pair?
(International Organization and Head Quarters)
1) UNICEF : New York
2) UNESCO : Paris
3) UNCTAD : Geneva
4) UNEP : Nairobi
5) UNIDO : Brussels

25. The World Inequality Report 2018 published by
1) World Economic Forum
2) International Monetary Fund
3) World Bank Group
4) World Inequality Lab
5) None of the above

26. Who is the new Director General of Police of Andhra Pradesh?
1) J.V.Ramudu
2) N.Sambasiva Rao
3) Dr M.Malakondaiah
4) R.P.Thakur 5) None of the above

27. Keoladeo National Park is located in which state?
1) Gujarat 2) Rajasthan
3) Madhya Pradesh 4) Karnataka
5) None of these

28. Find the incorrect one?
1) National Doctors Day : July 1
2) National Teachers Day : September 5
3) National Engineers Day : September 15
4) National Farmers Day : December 23
5) National Voters Day : January 26

29. National Democratic Alliance (NDA) was founded in
1) 1998 2) 1999 3) 2000
4) 2001 5) None of these

30. Audrey Azoulay (France) is the Director General of …
1) United Nations Development Programme (UNDP)
2) United Nations Environment Programme (UNEP)
3) United Nations Childrens' Fund (UNICEF)
4) United Nations Industrial Development Organization (UNIDO)
5) United Nations Educational, Scientific and Cultural Organization (UNESCO)

31. National Dairy Research Institute (NDRI) is located in which state?
1) Uttar Pradesh 2) Gujarat
3) Haryana 4) Madhya Pradesh
5) None of these

32. Which of the following is not a capital city of a country?
1) Buenos Aires 2) Rio de Janeiro
3) Santiago 4) Caracas 5) Havana

33. The world's tallest and longest glass bridge has opened in which country?
1) Russia 2) China 3) Japan
4) Brazil 5) None of the above

34. The National Association of Software and Services Companies (NASSCOM) is a trade association of Indian Information Technology(IT) and Business Process Outsourcing (BPO) industry. The Headquarters of NASSCOM is in…
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

35. Which of the following is NOT an Indian Private Sector Bank?
1) Yes Bank 2) Bandhan Bank
3) IDFC Bank
4) DBS Bank
5) DCB Bank



A.Ravi Prakash Reddy
Senior Faculty

36. Which state became the first state in the country to offer free power to farmers 24 hours a day?
1) Andhra Pradesh
2) Tamil Nadu
3) Kerala
4) Karnataka 5) Telangana

37. Which of the following organization published the 'Crime in India 2016' report?
1) Central Bureau of Investigation (CBI)
2) Central Industrial Security Force (CISF)
3) National Crime Records Bureau (NCRB)
4) National Investigation Agency (NIA)
5) None of the above

38. Jayant Rikhye is the CEO of…
1) HSBC India
2) Citigroup India
3) Standard Chartered India
4) BNP Paribas India
5) None of the above

39. The current member countries of World Trade Organization (WTO)?
1) 193 2) 189 3) 168 4) 164
5) None of these

40. Winter Olympic Games 2018 will be held in
1) Vancouver, Canada
2) Sochi, Russia
3) Pyeongchang, South Koprea
4) Tokyo, Japan
5) None of the above

Answers

1) 5	9) 3	17) 5	25) 4	33) 2
2) 3	10) 1	18) 4	26) 3	34) 1
3) 4	11) 1	19) 3	27) 2	35) 4
4) 2	12) 1	20) 3	28) 5	36) 5
5) 5	13) 5	21) 2	29) 1	37) 3
6) 5	14) 3	22) 4	30) 5	38) 1
7) 3	15) 4	23) 3	31) 3	39) 4
8) 4	16) 2	24) 5	32) 2	40) 3

స్కాలర్‌షిప్స్

న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ కల్చరల్ రీసోర్సెస్ & ట్రైనింగ్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

కల్చరల్ టాలెంట్ సెర్చ్ స్కాలర్‌షిప్ స్కీమ్-2018

స్కాలర్‌షిప్స్ సంఖ్య: 650

జనరల్ స్కాలర్‌షిప్స్: 375, ట్రెడిషనల్ ఆర్టిస్ట్ ఫ్యామిలీస్: 125, ట్రైబల్ కల్చర్/ ఎస్టీ స్టూడెంట్స్: 100, డిఫరెంట్లీ ఏబుల్డ్: 20, క్రియేటివ్ రైటింగ్/లిటరసీ ఆర్ట్స్: 30

స్కాలర్‌షిప్: సంవత్సరానికి రూ.3,600. ప్రత్యేక శిక్షణ ట్యూషన్ ఫీజుల కింద సంవత్సరానికి రూ.9,000 రీయింబర్స్ చేసుకోవచ్చు.

విభాగాలు: మ్యూజిక్, డాన్స్, డ్రామా, పెయింటింగ్, స్కల్ప్చర్, క్రాఫ్ట్స్, లిటరరీ ఆర్ట్స్ ....

దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్

చివరి తేదీ: 2018 జనవరి 31

ఉచిత దరఖాస్తు ఫారం, ఇతర వివరాలకు: CCRT Regional Centre, Opp CII, New Google Office, Madhapur to Kondapur Main Road, Madhapur, Hyderabad - 500084

చిరునామా: Centre For Cultural Resources And Training, Plot No. 15 A, Sector - 7, Dwarka, New Delhi - 110075

వెబ్‌సైట్: www.ccrtindia.gov.in

జనాభా సిద్ధాంతాలు - భారతదేశ జనాభా

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఇండియన్ ఎకానమి



సందీప్ కంభంపాటి
డైరెక్టర్,
డైమెన్షన్స్ కోచింగ్
సెంటర్, గుంటూరు.

జనాభాకు సంబంధించిన సిద్ధాంతాలపై చర్చ అతి పురాతనమైనది. ప్రాచీన తత్వవేత్తలైన కన్‌ఫ్యూషియస్, కౌటిల్యుడు, ప్లేటో, నవీన ఆర్థికవేత్తలైన ఆడమ్ స్మిత్ , డేవిడ్ రికార్డో కూడా తమ రచనల్లో జనాభా గురించి ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ప్రస్తావించారు. కౌటిల్యుడు తన అర్థశాస్త్రంలో 'అధిక జనాభా రాజకీయ, ఆర్థిక, సైనిక శక్తికి నాంది' అని పేర్కొన్నారు. కన్‌ఫ్యూషియస్ మాత్రం జనాభా, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఉండాలని సూచించారు. అతడే మొట్టమొదటిసారి Optimum Population ప్రస్తావన తెచ్చారు. ప్లేటో కూడా జనాభా పెరుగుదలపై నియంత్రణ ఉండాలని తెలిపారు. జనాభా సిద్ధాంతానికి ఒక పరిపూర్ణత తెచ్చింది మాత్రం థామస్ రాబర్ట్ మాల్థస్. ఆయన 1798లో Principle of Population అనే వ్యాసంలో జనాభా ప్రతి 25 సంవత్సరాలకు ఒకసారి రెట్టింపు అవుతుందని, తద్వారా ఆహార భద్రత విషయంలో సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. మాల్థస్ ప్రకారం జనాభా గుణశ్రేణిలో పెరుగుతుంటే, ఆహార సరఫరా మాత్రం అంకశ్రేణిలో పెరుగుతుందని తద్వారా తీవ్రమైన కరువుకాటకాలు సంభవించడం ద్వారా జనాభా తగ్గి తిరిగి జనాభాకి, పర్యావరణానికి మధ్య సమతౌల్యం ఏర్పడుతుంది. ఆయన తన వ్యాసంలో జనాభా నియంత్రణకు బ్రహ్మచర్యం, ఆలస్యంగా వివాహం చేసుకోవడం వంటి పద్ధతులను సూచించాడు. తరవాతికాలంలో ఆర్థికవేత్తలు మాల్థస్ సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో కార్ల్‌మార్క్స్ ఒకరు. మార్క్స్ ప్రకారం ఆర్థిక సమ పంపిణీ జరగకపోవడం వల్ల కరువుకాటకాలు ఉద్భవిస్తాయని, అధిక జనాభా వల్ల కాదని పేర్కొన్నారు. అయితే జె.ఎస్.మిల్, కీన్స్‌లు మాత్రం మాల్థస్‌ను సమర్థించారు.

Demographic Transition Theory

ఈ పదాన్ని మొదటిసారిగా వారిన్ థామ్సన్, ఫ్రాంక్ నోట్‌స్టిన్ ప్రయోగించారు. ఈ సిద్ధాంతం ప్రకారం ఒక దేశంలో జనాభా మొదటి దశలో జనన, మరణ రేటు అధికంగా ఉండి జనాభా పెరుగుదల శాతం తక్కువగా ఉంటుంది. రెండో దశలో జననరేటు పెరుగుతున్నప్పటికీ వైద్య రంగంలో వస్తున్న మార్పుల వల్ల మరణాల రేటు తగ్గుతుంది. దీంతో జనాభా విస్ఫోటనం జరుగుతుంది. మూడో దశలో అక్షరాస్యులైన జనాభా పెరుగుదల వల్ల జనన రేటు కూడా తగ్గుతుంది. దీంతో జనాభా వృద్ధిరేటు ఒక సమతౌల్యం పొందుతుంది.



భారతదేశ జనాభా

జనాభపరంగా భారతదేశం ప్రపంచంలో రెండో స్థానంలో ఉంది 2016-17 అంచనాల ప్రకారం భారతదేశ జనాభా సుమారు 132 కోట్లు. 2016 అంచనాల ప్రకారం భారతదేశంలో జననరేటు 19.3 కాగా, మరణరేటు 7.3, 2009 అంచనాల ప్రకారం ఆయుర్దాయం 68.89 సంవత్సరాలు, ఇందులో పురుషుల ఆయుర్దాయం సగటున 67.46 సంవత్సరాలు, మహిళల్లో 72.61 సంవత్సరాలు. 2016 అంచనాల ప్రకారం శిశు మరణరేటు ప్రతి వెయ్యి జననాల్లో 41 మరణాలుగా నమోదయ్యాయి. 2009 అంచనాల ప్రకారం 63.6% జనాభా 15-64 సంవత్సరాల మధ్య వయసున్నవారు. 1998లో భారత జనాభా 100 కోట్లకు చేరుకుంది. కొన్ని అంచనాల ప్రకారం 2022 నాటికి భారత్ జనాభాలో చైనాను మించవచ్చు. 2050 నాటికి భారతదేశ జనాభా 170 కోట్లకు చేరవచ్చు. 2020 నాటికి సగటు భారతీయుడి వయసు 29 సంవత్సరాలని అంచనా. అదే చైనాలో 37, జపాన్‌లో 48 సంవత్సరాలు.

భారతదేశ జన గణన

1871 నుంచి ప్రారంభించి 2011 మధ్య 15 సార్లు భారతదేశంలో జన గణన నిర్వహించారు. దీన్ని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో Registrar General and Census Commissioner నిర్వహిస్తుంది. ఇందుకోసం Census of India చట్టం చేశారు. 1921 సంవత్సరాన్ని భారతదేశ జనాభా లెక్కల్లో 'The year of great divide' అంటారు. ఆ సంవత్సరంలోనే మొదటిగా మరణాల రేటు తగ్గి జనాభా పెరుగుదల రేటు విస్ఫోటన స్థాయికి చేరుకుంది. 1961-81 మధ్య భారతదేశ జనాభా వృద్ధి రేటు అత్యధికంగా సంవత్సరానికి 2.2%గా నమోదయింది. 2011 జన గణనలో మొదటిసారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఈ జన గణనకు సుమారుగా రూ.2200 కోట్లు ఖర్చు అయింది. 1931 తరవాత మొదటిసారి 2011 జనగణనలో కుల ప్రస్తావన చోటు చేసుకుంది. 2011 గణనలో మొదటిసారి హిజ్రాలను కూడా గణించారు. భారత్ లో 68.84% ప్రజలు గ్రామీణ ప్రాంతాల్లో, మిగిలినవారు పట్టణాల్లో నివసిస్తున్నారు. మతపరమైన గణాంకాన్ని పరిశీలిస్తే హిందువులు 79.80%, ముస్లింలు 14.23%, క్రైస్తవులు 2.30% ఉన్నారు. 2011లోనే మొదటిసారి ఏ మతం కాదు అనే ఒకకొత్త అంశాన్ని చేర్చారు.

- భారతదేశ అక్షరాస్యత - 74.04%
- పురుషుల అక్షరాస్యత శాతం - 82.14%
- మహిళల అక్షరాస్యత శాతం - 65.46%
- అక్షరాస్యతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ
- అక్షరాస్యతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్
- అత్యధిక జనాభా కలిగిన రాష్ట్రం - ఉత్తరప్రదేశ్
- అత్యల్ప జనాభా కలిగిన రాష్ట్రం - సిక్కిం
- భారతదేశ జనసాంద్రత ప్రతి చదరపు కిలోమీటర్‌కు - 382 మంది.
- జనసాంద్రతలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - బీహార్(చదరపు కిలోమీటర్‌కు 1102 మంది)
- జనసాంద్రతలో చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్ (చదరపు కి.మీటర్‌కు 17 మంది)
- లింగ నిష్పత్తి - ప్రతి 1000 మంది పురుషులకు 943 మంది స్త్రీలు
- లింగ నిష్పత్తిలో మొదటి స్థానంలో నిలిచిన రాష్ట్రం - కేరళ(ప్రతి 1000 మంది పురుషులకు 1084 మంది స్త్రీలు), చివరి స్థానంలో నిలిచిన రాష్ట్రం - హర్యాన(ప్రతి 1000 మంది పురుషులకు 879 మంది స్త్రీలు)

స్వాతంత్ర్యానంతరం విద్యా కమిషన్లు

టిఆర్‌టి - 2017

పర్‌స్పెక్టివ్స్ ఇన్ ఎడ్యుకేషన్

ఈశ్వరీభాయి పటేల్ కమిటీ

1977లో జనతా ప్రభుత్వం గుజరాత్ విశ్వవిద్యాలయ వైస్ చాన్స్‌లర్ అయిన ఈశ్వర్‌భాయ్ పటేల్ కమిటీని నియమించింది. ఈ కమిటీ అధ్యక్షతన సెకండరీ స్థాయి విద్యాకోర్సులు, సిలబస్, పాఠ్యపుస్తకాలు సమీక్షించారు.

కమిటీ ముఖ్య సిఫారసులు

- విద్యను నియత, అనియత విధానాల ద్వారా అందించాలి
- విద్యార్థుల వ్యక్తిగత అవసరాలు తీరే విధంగా పాఠ్యప్రణాళికను రూపొందించాలి.
- పాఠ్యప్రణాళిక స్థానిక పరిస్థితుల ప్రకారం తయారు చేయాలి
- మౌళిక పాఠ్యప్రణాళిక కనిష్ఠంగా ఉండాలి
- పని విద్యకు ముఖ్యస్థానం ఉండేలా కొఠారి కమిషన్ సహితం ఆమోదించిన గాంధీజీ రూపొందించిన విద్యా సూత్రాలకు విద్యా విధానంలో ముఖ్య స్థానం కల్పించాలి.
- పిల్లలకు తరగతి గది ఒక్కటే అభ్యసనాధారం కాకూడదు. విద్యా కార్యక్రమాలను పిల్లలు అనేక మార్గాల ద్వారా విషయాలను నేర్చుకునేలా రూపొందించాలి
- సమాజోపయోగ ఉత్పాదక కార్యక్రమాన్ని అమలు చేయాలి
- మాధ్యమిక దశలో SUPW కార్యక్రమాన్ని పటిష్ఠంగా అమలు చేయడానికి ఎన్ సిఇఆర్‌టి ఫ్రేమ్ వర్క్ సిఫారసు చేసినట్లు వారానికి 3 గంటలు కాకుండా 6 గంటలు కేటాయించాలి.
- విద్యా స్వరూపం ఇలా ఉండాలి
  1) ప్రాథమిక తరగతులు 1 నుంచి 4/5 వరకు
  2) ప్రాథమికోన్నత తరగతులు 4/5 నుంచి 7/8 వరకు
  3) మాధ్యమిక తరగతులు 8/9 నుంచి 10 వరకు
- 1 నుంచి 4/5 తరగతి వరకు టైంటేబుల్ ధృడంగా ఉండనక్కరలేదు
- ఉపాధ్యాయులకు మార్గదర్శక పుస్తకాలను, బోధనోపకరణాలను ఇవ్వాలి
- 1 నుంచి 4/5 తరగతి వరకు హోం వర్క్‌ను నిషేధించాలి.
- విద్యార్థుల్లో స్వీయ అధ్యయన అలవాటును అభివృద్ధి చేయాలి
- స్థానిక అవసరాలకనుగుణంగా పాఠశాల సమయాలను నిర్ణయించాలి
- ఉపాధ్యాయుల లభ్యత, పిల్లల అవసరాలను, ప్రయోగశాల సౌకర్యాలు, ఇతర పరికరాల లభ్యతను బట్టి లెక్కలు, సైన్స్ కోర్సులను రూపొందించాలి
- అలా కానప్పుడు ఈ సబ్జెక్టులకు ప్రత్యామ్నాయ కోర్సులను రూపొందించాలి.
- అనేక సబ్జెక్టులు కలిసి ఉండటం వల్ల 'సోషల్ స్టడీస్' అధ్యయనం భారంగా తయారైంది. అందుకని దీన్ని చరిత్ర, పౌర శాస్త్రం, భౌగోళిక శాస్త్రం, సబ్జెక్టు అంశాలతోనే తయారు చేయాలి. వాణిజ్యశాస్త్రం మనోవిజ్ఞాన శాస్త్రం సబ్జెక్టు అంశాలను ఇందులో చేర్చకూడదు.
- బోధన పరికరాలను తయారు చేయడంపై ఎన్ సిఇఆర్‌టి దృష్టి సారించాలి. రాష్ట్ర ప్రభుత్వాలకు పరీక్ష బోర్డులకు, పాఠశాలలకు, ఇతర విద్యాసంస్థలకు ఈ పరికరాలను స్వీకరించి వాటిని తమ అవసరాలకు అనుగుణంగా మార్పు చేసుకునే స్వేచ్ఛను ఇవ్వాలి.
- బడిమానివేసిన పిల్లలు మళ్లీ బడిలో చేరేందుకు ఉపయోగపడే బహుళ ప్రవేశ విధానాన్ని అమలు చేయాలి.
- ప్రాంతాల వారీ అవసరాలు గుర్తించి అదనంగా ఉపాధ్యాయులను నియమించాలి.

మాల్కం ఆదిశేషయ్య కమిటీ

ఈ కమిటీని 1977లో నియమించారు. అధ్యక్షుడిగా మాల్కం ఆదిశేషయ్య వ్యవహరించారు. 1978లో నివేదికను సమర్పించారు. దాని పేరు లెర్నింగ్-టు-డు.

కమిటీ ముఖ్య సిఫారసులు

ఉన్నత మాధ్యమిక విద్యా స్థాయి(+2స్టేజి)లో రెండు విధాల విద్యా ప్రణాళికలుండాలి. అవి..

1. సాధారణ విద్యా ప్రణాళిక(General education spetrum)
2. ఔద్యోగిక విద్యా ప్రణాళిక(Vocationalised spetrum)

సాధారణ విద్యా ప్రణాళికలో 15 శాతం సమయాన్ని ఒక భాషాధ్యయనానికి, 15 శాతం సమయాన్ని ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాల్గొనే SUPW(Socially Useful Productive Work) ప్రణాళికలో కార్యక్రమానికి కేటాయించాలి.

- 70 శాతం సమయాన్ని సాధారణ విద్యా ప్రణాళికలో ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. మొత్తం 16 ఎలక్టివ్స్ ఉంటాయి.
- ఔద్యోగిక లేదా వృత్తి విద్యా ప్రణాళికలో కోర్సు నిర్వహణ ఈ కింది విధంగా ఉంటుంది.

1. ఒక భాషను/అధ్యయనం చేసేలా 15 శాతం సమయాన్ని భాషాధ్యాయనానికి కేటాయించాలి.
2. 15 శాతం సమయాన్ని ప్రతి విద్యార్థి జనరల్ ఫౌండేషన్ కోర్సుకు వెచ్చించాలి
3. 70 శాతం సమయాన్ని వొకేషనల్ ఎలక్టివ్స్‌కు కేటాయించాలి. వొకేషనల్ ఎలక్టివ్స్‌లో రెండు రకాల కోర్సులుంటాయి. అవి
   1) వ్యవసాయ సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్
   2) వ్యవసాయేతర సంబంధిత వొకేషనల్ ఎలక్టివ్స్

- ఉన్నత మాధ్యమిక పాఠశాల అధికారులు అప్పుడప్పుడు ఈ కార్యక్రమాలను సమీక్షిస్తుండాలి.
- ఈ దశలో విద్యానిర్వహణను సాధారణ విద్యా ప్రణాళికగా, ఔద్యోగిక విద్యా ప్రణాళికగా విభజించడం అనేది ధృడంగా ఉండకూడదు.
- ఎలక్టివ్స్‌ను అందించే స్కూళ్లు మూడు రకాలు...

1. సాధారణ విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
2. ఔద్యోగిక విద్యా ప్రణాళికను అమలు చేసే స్కూళ్లు
3. రెండు ప్రణాళికలను అమలు చేసే స్కూళ్లు

- వృత్తి విద్యా కోర్సులను నిర్ణయించి వాటిని నిర్వహించే పాఠశాలలను గుర్తించడానికి వొకేషన్ సర్వేలను చేపట్టాలి.
- మంచి సౌకర్యాలు ఉన్న ప్రస్తుత వృత్తి/సాంకేతిక పాఠశాలలో డబుల్ షిఫ్టులను నిర్వహించడం ద్వారా, డిమాండ్‌ను బట్టి ఐటిఐ, పాలిటెక్నిక్‌లలో అదనపు కోర్సులను నిర్వహించడం ద్వారా ఉన్న సౌకర్యాలనే ఉపయోగించి వృత్తి విద్యను అమలు చేయవచ్చు.
- గ్రామీణ ప్రాంతాల్లో వృత్తి విద్యావకాశాలు దాదాపు లేకపోవడం వల్ల కొత్త స్కూళ్లను నిర్మించి అవసరమైన సౌకర్యాలను కల్పించాలి.
- 3,4 స్కూళ్లకు కలిపి ఒక కౌన్సెలింగ్, ప్లేస్‌మెంట్ అధికారిని నియమించాలి
- +2 స్థాయిలో వృత్తివిద్య అమలుకు విశ్వవిద్యాలయాలు వృత్తి పూర్వక, వృత్యంతర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని నిర్వహించాలి.
- పాఠ్య ప్రణాళికను, పాఠ్యపుస్తకాలను నిపుణులైన విద్యావంతులు రూపొందించాలి
- ఔద్యోగిక ఉన్నత మాధ్యమిక విద్యాస్థాయిని పూర్తిచేసిన వారికి అప్రెంటిస్‌షిప్ కార్యక్రమాన్ని నిర్వహించాలి. ప్రభుత్వం ఉద్యోగవకాశాల్లో వీరికి ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఈ స్థాయిలో వృత్తి విద్యా కార్యక్రమాల సమన్వయానికి, సహకారానికి, మూల్యాంకనానికి జాతీయ స్థాయిలో జాతీయవృత్తి విద్యా కౌన్సెల్‌ను, రాష్ట్ర స్థాయిలో వృత్తి విద్యా కౌన్సెల్‌ను ఏర్పాటు చేయాలి.




తీగల జాన్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

తేట తెలుగు

కనికరం = దయ
జిత్తు = మాయ
అర్కుడు = సూర్యుడు
మదం = గర్వం

పదవృత్తం

పదాల ఆధారంగా వృత్తాన్ని తెలుగులో పూరించండి




1.మురళి 4. క్షామం
2. నివాసం 5. తటాకం
3. అప్పు 6. భారం

పద్యం

తప్పులెన్నువారు తండోప తండంబు
లుర్విజనులకెల్ల నుండు తప్పు
తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు
విశ్వదాభిరామ వినుర వేమ

భావం: ఎదుటివారిలో తప్పులు వెతికేవారు కోకొల్లలు. కానీ వారు తమ తప్పును మాత్రం గ్రహించలేరు.

చుక్కలు కలపండి





అది అంతు చిక్కని రహస్యం. ఆ బావిలో నుంచి నీరు ఊటలా వస్తూనే ఉంటుంది. ఆ నీటిని కొలిస్తే సెకనుకు 640 లీటర్ల నీరు ఉబికి వస్తున్నట్లుగా తేలింది. జాకబ్స్ వెల్‌గా పిలిచే ఈ బావి టెక్సాస్‌లో ఉంది.

ఆ బావి... ఓ రహస్యం

ఆ బావి ఉండేది నాలుగు మీటర్ల వ్యాసార్ధమే. అయితే ఏం? అందులో నుంచి నిమిషానికి కొన్ని వేల గ్యాలన్ల నీరు బయటకు వస్తూనే ఉంటుంది. ఇందులో నీరు స్వచ్ఛంగా, చల్లగా ఉంటుంది. థ్రిల్‌ను కోరుకునే వారు ఇక్కడికి వచ్చి డైవింగ్ చేస్తుంటారు. సూర్యకిరణాలు పడుతున్నప్పుడు బావిలో నీరు స్వచ్ఛంగా మెరిసిపోతూ ఉంటుంది. ఈ బావిని 1850లో గుర్తించారు. ఇప్పుడిది ప్రముఖ పర్యాటక ప్రదేశంగా పేరొందింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ ఇక్కడ ఈత కొట్టడానికి వస్తుంటారు.



గుహల్లో మర్మం

బావి లోతెంత? నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? ఈ రహస్యాలను చేధించాలని కొంత మంది గజ ఈతగాళ్లు(డైవర్లు) ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నంలో వాళ్ల ప్రాణాలు కోల్పోయారు. రహస్యం మాత్రం వీడలేదు. ఇప్పటి వరకు ఆ రహస్యం చేధించే క్రమంలో ఎనిమిది మంది డైవర్లు చనిపోయారు. కొంత మంది డైవర్లు ఈ బావి అడుగు భాగంలో నాలుగు గుహలున్నట్లు గుర్తించారు. మూడు గుహల్లోకి డైవర్లు వెళ్లి రాగలిగారు. నాలుగో గుహ మాత్రం చాలా ఇరుకుగా ఉన్నట్లు గుర్తించారు. సున్నపురాళ్లతో ఈ గుహ చాలా అందంగా ఉంటుందట. అందుకే ఈ ఛాంబర్‌ను 'వర్జిన్ కేవ్'గా పిలుస్తున్నారు. ఈ బావిలో దూకితే ఏదో స్ప్రింగ్ నెట్టినట్టుగా పైకి నెట్టబడుతారట. బావిలో దూకినా రెండు అడుగులకు మించి లోపలకు వెళ్లలేరట. నీటి ఒత్తిడి అలా ఉంటుందట.



నీళ్లు ఆగిపోయాయి!

జాకబ్స్ వెల్‌లో నుంచి నీటి ప్రవాహం ఒకసారి ఆగిపోయిందట. మొదటిసారి 2000 సంవత్సరంలో నీళ్ల రావడం నిలిచిపోయిందట. దీన్ని వేకప్ కాల్‌గా పర్యావరణ వేత్తలు అభివర్ణించారు. పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించకపోతే నీటి కొరత ఏర్పడుతుందనే దానికి ఇది సూచనగా భావించారు. మళ్లీ 2008లో ఒకసారి వాటర్ ఫ్లో ఆగిపోయింది. జాకబ్స్ వెల్ వంటి సున్నితమైన పర్యావరణ హితమైన ప్రదేశాలను భావితరాల కోసం సంరక్షించాలని పర్యావరణ ప్రేమికులు కోరుకుంటున్నారు.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. sent ▶ ....
2. stew ▶ ....
3. seat ▶ ....
4. ster ▶ ....
5. tvse ▶ ....

సామెతలు

అత్తమీద కోపం దుత్త మీద చూపినట్లు!

విత్తు ఒకటేస్తే చెట్టు ఒకటి మొలుస్తుందా!

దారి కనుక్కోండి



చెప్పగలరా?

నేను ఆరక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో మొదటి మూడు అక్షరాలు కలిపితే కళ అని అర్థం, అలా 2,1,3- ఎలుక, 5,3,1,2- నక్షత్రం, 5,4,6- కూర్చోండి అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మీరెలా ఆలోచిస్తే అలాగే తయారవుతారు. బలహీనులని భావిస్తే బలహీనులే అవుతారు. శక్తిని స్మరిస్తే శక్తిమంతులే అవుతారు.

- స్వామి వివేకానంద



పొడుపు కథలు


తోకలేని పిట్ట తొంభై ఆమడలు తిరిగింది.

ఇల్లంతా తిరిగి మూలన కూర్చుంటుంది. ఏమిటది?

నోరు తిరుగుతోందా?

Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.

కింది బొమ్మలోని ఐదు తేడాలను గుర్తించండి



జవాబులు

జంతర్‌మంతర్ : 1. nest 2. west 3. east 4. rest 5. vest
పదవృత్తం : 1.వేణువు 2. నెలవు 3. అరువు 4. కరవు 5. చెరువు 6. బరువు
చెప్పగలరా? : ARTIST
పొడుపు కథలు : ఉత్తరం, చీపురు

చౌటుప్పల్



మాట్లాడుతున్న రఘుబాబు

రజక పోరుగర్జనను విజయవంతం చేయాలి

వలిగొండ, జనవరి 1 : ఎస్సీ సాధన రజక పోరుగర్జన ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన సభను విజయవంతం చేయాలని నల్లగొండ జిల్లా రజక సంఘం డైరెక్టర్ రఘుబాబు, ఉపా ధ్యక్షుడు బొడ్డుపల్లి స్వామి పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన ము ఖ్యకార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు వెలిమినేటి సత్యనారాయణ పాల్గొన్నారు.

సమాచారం

పార్టీ పటిష్ఠతకు కృషిచేయాలి

రామన్నపేట, జనవరి 1 : టీడీపీ పూర్వ వైభవం తీసుకురావడానికే కార్యక ర్తలంతా ఇంటింటికీ తిరిగి ముమ్మరంగా కృషి చేయాలని మండల అధ్యక్షుడు నీల అయిలయ్య కోరారు. మండలంలోని నిధా నపల్లి గ్రామంలో సోమవారం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీని ఎన్నుకు న్నారు. కార్యక్రమంలో మండల నాయ కులు ఎం.ఫజల్‌బేగ్, ఉప్పల ప్రభాకర్, ఆగు మల్లయ్య, వి.లింగయ్య, సీహెచ్. రమేష్, ధర్మయ్య పాల్గొన్నారు.

బహిరంగ సభను విజయవంతం చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 1 : భువనగిరిలో మంగళవారం జరిగే దళిత శక్తి ప్రోగ్రాం బహిరంగ సభను విజయవంతం చేయాలని డీఎస్పీ చౌటు ప్పల్ సర్కిల్ ఇన్ చార్జి వంగరి లింగ స్వామి, మండల ఇన్ చార్జి పెద్దులు, కిరణ్, లింగస్వాములు కోరారు. సోమ వారం మండలకేంద్రంలో జరిగిన వారు మాట్లాడారు. మాదిగ కులస్తుల్లో ఆత్మవి శ్వాసాన్ని నింపుతూ రాజ్యాంగ మౌలిక సూత్రాలను ప్రతి వ్యక్తికి తెలియజేయా లనే సంకల్పంతో విశారదన్ మహారాజ్ చేపట్టిన పాదయాత్ర కార్యక్రమం భువన గిరిలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభ కు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజ యవంతం చేయాలని కోరారు. కార్యక్ర మంలో నాయకులు ప్రసాద్, స్వామి, రాజు, సంజీవ, జగన్ , మహేష్, శివరాజ్, సైదులు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరించిన నాయకులు

పద్మశాలీలు ఐకమత్యంతో మెలగాలి

భూదాన్‌పోచంపల్లి, జనవరి 1 : పద్మశాలీలు ఐకమత్యంతో మెలగాలని, ఆర్థికంగా, సామాజిక, రాజకీయంగా అభి వృద్ధి చెందాలని భూదాన్‌పోచంపల్లి పద్మశాలి మహాజన సంఘం అధ్యక్షుడు సీత చంద్రయ్యశ్రేష్టి అన్నారు. సోమ వారం మండలకేంద్రంలోని శ్రీ మార్కండే శ్వరస్వామి ఆలయంలో నూతన సంవ త్సరం 2018 క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో దేవాలయం కమిటీ అధ్యక్షుడు కర్నాటి పాండు పద్మ శాలి మహాజన సంఘం ప్రధానకార్యదర్శి భారత పురుషోత్తం, సహాయకార్యదర్శి బోగ రాములు, సభ్యులు కడవేరు ఎల్ల ప్ప, దుద్యాల పాపయ్య, సీతరాములు, పున్న బుగ్గరాములు, ఆటిపాముల నాగే శ్వర్, అంకం మురళి పాల్గొన్నారు.

'ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి'



సమావేశంలో మాట్లాడుతున్న తడ్క రమేష్

భూదాన్‌పోచంపల్లి, జనవరి 1 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న చేనేత సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవా లని భూదాన్‌పోచంపల్లిలోని చేనేత టైఅండ్‌డై అసోసియేషన్ అధ్యక్షుడు తడ్క రమేష్ అన్నారు. సోమవారం భూదాన్‌పోచంపల్లిలోని పోచంపల్లి చేనేత టైఅండ్‌డై సిల్క్ చీరల ఉత్పత్తిదారుల సంఘం 40వ వార్షికోత్సవ మహాసభ స్థానిక జేబీ హోమ్స్ ఆవరణలోని శ్రీభక్త మార్కండేశ్వరస్వామి సభాప్రాంగణం లో ఏర్పాటు చేసిన సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడారు. పోచంపల్లి టైఅండ్‌డై అసోసియేషన్ ప్రతినిధులు కేవలం వీవర్స్ బెనిఫిషర్స్‌గానే గుర్తింపు పొందా రన్నారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజ రైన చేనేత సేవా కేంద్రం డైరెక్టర్ హిమజకు మార్ మాట్లాడుతూ మారుతున్న కాలానుగు ణంగా చేనేత ఉత్పత్తుల్లో నాణ్యతతోపాటు వినూత్న డిజైన్లను రూపొందించుకోవాల్సిన అ వసరముందన్నారు. ఈ సమావేశానికి హాజ రైన విశ్రాంత ఉద్యోగి రాంగోపాల్‌రావు మా ట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌కనుగు ణంగా వస్త్రాలు ఉత్పత్తి చేయాలని కోరారు. సమావేశంలో చేనేత రాష్ట్ర నాయకులు గర్దా సు బాలయ్య, కర్నాటి ధనుంజయ, తడ్క వెంకటేష్, మాజీ ఎంపీపీ బడుగు దానయ్య, అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కడ వేరు చంద్రయ్య, అసోసియేషన్ అధ్యక్షుడు తడ్క రమేష్, ప్రధానకార్యదర్శి భారత లవకు మార్, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్, అర్బన్‌బ్యాంక్ చైర్మన్ చిట్టి పోలు శ్రీనివాస్, మార్కండేశ్వరస్వామి ఆలయం చైర్మన్ కర్నాటి పాండు, బడుగు చండికేశ్వర్, కడవేరు దేవందర్, బోగ విష్ణు, కుందారపు జంగయ్య, అసోసియేషన్ ప్రతిని ధులు భారత బాల్‌రత్నం, భారత రఘు, వినో ద్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సంగెం చంద్రయ్య తదిత రులు పాల్గొన్నారు.

ప్రజల సహకారాలతోనే గ్రామాభివృద్ధి

సంస్థాన్ నారాయణపురం, జనవరి 1 : ప్రజలందరి సహాయ, సహకారాలతో గ్రామాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మానవత్వం సేవా ట్రస్ట్‌చైర్మన్ గట్టు శంకర్ తెలిపారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మానవత్వ సేవా ట్రస్ట్‌ను స్వామిజీ ఎస్ఎల్ ఎన్ .మూర్తి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, ఎంపీటీసీ వడ్డె పల్లి గోపమ్మరాములు, నిర్వాహకులు గట్టు యాదగిరి, కొండ వెంకటేష్, శ్రీను, బాలకృష్ణ, సాధు వెంకన్న పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంకోసం ఉద్యమాలు

సంస్థాన్‌నారాయణపురం, జనవరి 1 : ప్రజా సమస్యలను పరిష్కారంకోసం రానున్న రోజుల్లో మరిన్ని ప్రజాఉద్య మాలు నిర్వహిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దోనూరి నర్సిరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు దొంతగోని పెద్దులు తెలిపారు. భువనగిరిలో జరిగిన సీపీఎం జిల్లా మహాసభల్లో మండలంలోని నాగవారిగూ డెం గ్రామానికి చెందిన దోనూరి నర్సిరెడ్డి సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడిగా, పుట్ట పాకకు చెందిన దొంతగోని పెద్దులు జిల్లా కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు.

నేడు డయల్ యువర్ డీఎం

వలిగొండ, జనవరి 1 : డయల్ యువర్ డీఎం కార్యక్రమం మంగళవారం ఉదయం 11గంటల నుంచి 12గంటల వరకు నిర్వహించనున్నట్లు యాదగిరిగుట్ట డిపో మేనేజర్ టికిషన్ రావు తెలిపారు. సలహాలు, సూచనలు, సమస్యలను ఫోన్ ద్వారా అం దజేయాలని ప్రయాణికులకు విజ్ఞప్తిచేశారు.

నూతన సంవత్సరంలో అన్నీ శుభాలే కలుగాలి

» ఎంపీ బూర నర్సయ్యగౌడ్

భూదాన్‌పోచంపల్లి, జనవరి 1 : నూత న సంవత్సరంలో అన్నీ శుభాలే జరుగుతా యని భువనగిరి ఎంపీ డాక్టర్ బూర నర్స య్యగౌడ్ అన్నారు. సోమవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు టీఆ ర్ఎస్ శ్రేణులు స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌తోపాటు మాజీ మంత్రి ఎలిమినేటి ఉమామాధవరెడ్డి లను భూదాన్‌పోచంపల్లికి చెందిన టీఆర్ఎస్ నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా నాయకుడు కోట మల్లారెడ్డి, టీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, నాయకులు రావుల శేఖర్‌రెడ్డి, సర్పం చులు బత్తుల శ్రీశైలంగౌడ్, పాక కవితా వెంక టేష్‌యాదవ్, డి.చంద్రయాదవ్, తంతరపల్లి వెంకటేష్‌గౌడ్, గుండు మధు, కర్నాటి రవీం దర్, నోముల మాధవరెడ్డి, గుణిగంటి మల్లేష్ గౌడ్, ముత్యాల మహిపాల్‌రెడ్డి, శివాజీ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీకి శుభాకాంక్షలు తెలుపుతున్న జిల్లా నాయకుడు కోట మల్లారెడ్డి

ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఎన్నిక

వలిగొండ, జనవరి 1 : మండల కేం ద్రంలో ఎస్ఎఫ్ఐ 10వ పట్టణ మహాసభను మండల అధ్య క్షుడు గర్దాసు మనో హర్ అధ్యక్షతన 16మంది సభ్యులతో పట్టణ కమి టీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా గన్నెబోయిన ఉమేష్, ప్రధాన కార్యదర్శిగా గన్నెబోయిన ఉదయ్, ఉపాధ్య క్షులుగా బోదాసు అరవింద్, మహ్మద్, అష్రోజ్‌పాషా, సందెల జహంగీర్, సహాయ కార్యదర్శులుగా గంజి మహేష్, బోదాసు చందు, బత్తుల మహేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ రూరల్, జనవరి 1 : మండలంలోని డి.నాగారం గ్రామంలో సోమ వారం మత్స్య పారిశ్రామిక సహ కార సం ఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షు డిగా గట్టు పెద్దరామ చంద్రం, ఉపాధ్యక్షు డిగా చింతల నర్సింహ, కార్యదర్శిగా గట్టు రమేష్, డైరెక్టర్లుగా గట్టు బుచ్చయ్య, గట్టు సత్యనారాయణ, ముత్తయ్య, మారయ్య, నాగేశ్వర్, రామచంద్రంలు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు గట్టు సుధాకర్, సభ్యులు మల్లేష్ ఉన్నారు.

నూతన సంవత్సరంతో ఆలయాల్లో రద్దీ



పోచంపల్లిలోని సాయిబాబా ఆలయంలో..

భూదాన్‌పోచంపల్లి, జనవరి 1 : భూదాన్‌పోచంపల్లి మండలం దేశ్‌ముఖి గ్రామశివారులోని సాయిబృందావనంలోని సాయిబాబా ఆలయంలో సోమవారం నూ తన సంవత్సరం సందర్భంగా భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జంటనగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్ తోపాటు పరిసర రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల భక్తులు ఆలయాన్ని సందర్శించారు. విశ్వ శాంతి, సాయిసేవా, ప్రచార్ సమాజ్ చారి టబుల్ ట్రస్ట్‌ఫౌండర్ చైర్మన్ ఘంటా నారా యణస్వామి పర్యవేక్షణలో దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

వలిగొండ : మండలంలో నూతన సంవ త్సర వేడుకలు ఘనంగా జరిగాయి. మత్స్యగిరి లక్ష్మీనరసింహుడి, త్రిశక్తి, సుంకి శాల వెంకటే శ్వరస్వామి ఆలయాలు భక్తుల పూజలు, అర్చనలు, వ్రతాలతో రద్దీగా మారింది.

చౌటుప్పల్ : చౌటుప్పల్ మండలంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ప్ర జలు ఘనంగా నిర్వహించారు. 2017 సంవత్స రానికి ఆదివారం అర్ధరాత్రి ఘనంగా వీడ్కోలు పలికి, 2018సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు ఇళ్ల ముందు రంగులతో అందంగా ముగ్గులను అలంక రించారు.



మత్స్యగిరి ఆలయంలో భక్తుల రద్దీ

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.00,2.15,5.45,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00

PRASADS 10.00,12.45,3.30,4.45,8.30,11.00
PVR 10.00,1.05,4.10,7.15,10.20
PVR బంజారాహిల్స్ 10.15,7.45,11.00
PVR 10.05,1.25,4.20,7.55,10.50
PVR 10.05,11.05,1.10,4.50,7.55,10.30,11.00
INOX 9.30,12.15,4.30,7.30,10.30

INOX 10.00,1.40,4.15,7.20,10.40
AMEERPET 11.30,1.30,7.45,10.45
SHAMEERPET 10.00,4.15,7.30,10.30
Cine Planet 10.30,1.20,4.20,7.20,10.10
Cinépolis 10.15,1.50,4.30,7.10,10.45
Cinépolis 9.45,1.10,3.55,7.55,10.15

Cinépolis 10.20,1.20,4.10,7.50,10.00
TIVOLI సికింద్రాబాద్ 1.50,7.50,10.40
దిల్‌సుఖ్‌నగర్- 1.30,4.30,7.30,11.00
ఎ/సి - 11.00,6.00,9.15
ASIAN 10.30,1.40,4.20,7.30,10.20
ASIAN కూకట్‌పల్లి - 10.30,4.30,7.20,10.20

మూసాపేట - 11.30,2.30,6.30,9.30
ASIAN 10.45,1.40,4.20,7.35,10.10
ASIAN RADHIKA 10.45,1.40,7.35,10.15
ASIAN ఎ/సి - 11.15,2.00,6.00
Cinetown సినీటౌన్ - 11.00,6.00,9.15

MULTIPLEX 11.00,1.45,4.45,7.45,10.45
ASIAN చింతల్ - 2.15,9.15
ASIAN శ్రీదేమి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
పద్మావతి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15

శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
శ్రీలత - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.15,2.15,6.15,9.15
సుష్మ - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00
గెలాక్సి - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

SVసినీపార్క్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
గణేష్ - శంషాబాద్ 11.15,2.15,6.15,9.15
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్ | SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్
రాధిక ఎ/సి - వరంగల్
అశోక - హన్మకొండ
సన్ సినిమా - కమలాపురం
ప్రారంభ చిత్రం
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - ఖాజిపేట్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి - మర్రిపెడ
శ్రీలక్ష్మి - డోర్నకల్
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
తిరుమల - ములుగు
బాలాజీ - చేర్యాల
వెంకటేశ్వర - ఏటూరునాగారం
సూర్య కెఎం - నెక్కొండ
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్ పర్తి
లక్ష్మీశ్రీనివాస - ములుగుఘన్ పూర్

ఖమ్మం
వినోద - ఖమ్మం
దుర్గా - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయి బాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయిసుమన్ - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలెస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజి - నేలకొండపల్లి
శివం ఎ/సి - సారపాక
శ్రీదుర్గ ఎ/సి - బోనకల్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
మహేశ్వరి - రాయకల్
శారదా పిక్చర్ ప్యాలెస్ - కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్
వెంకటేశ్వర - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్ పూర్

నిజామాబాద్
విజయ - నిజామాబాద్
ప్రియా - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి ఎ/సి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
సుదర్శన్ - భీంగల్
కృష్ణ ఎ/సి - నందిపేట
మహేశ్వరి - బాన్సువాడ
పరమేశ్వర - బిచ్ కుంద

మహబూబ్‌నగర్
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
శ్రీసాయిరాం - అచ్చంపేట్
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
నేషనల్ - కల్వకుర్తి
శివసాయి - ఐజా
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకటరమణ - మక్తాల్
లక్ష్మి ఎ/సి - కోస్గి
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
రాఘవేంద్ర - దేవరకద్ర
వెంకటేశ్వర - పెబ్బేరు

నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
2K Projectionతో ప్రారంభం
కిషోర్ - సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
భద్రాద్రి - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
సుజనా - చిట్యాల
లక్ష్మి ఎ/సి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
వెంకటేశ్వర - వలిగొండ
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచెర్ల
తారా సినిమా - మోత్కూరు

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
తిరుమల - సిసి నస్పూర్
కమల ఎ/సి - భైంసా

మెదక్
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామా - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మల్లేశ్వరి -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
వెంకటేశ్వర - తూప్రాన్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి
శ్రీనివాస - దుబ్బాక

రంగారెడ్డి
సినిమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర ఎ/సి - తాండూర్
శారదా ఎ/సి - పరిగి
సాయిబాబా - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గా - గంగావతి
కూడలిసంఘమేశ్వర - సింధనూర్
సవిత - దేశాయ్ క్యాంప్
అపర్ణ 70 ఎ/సి - మాన్వి
ఆనంద్ ఎ/సి - దేవదర్గ్

మేళ్లచెర్వు శివాలయంలో జడ్జి ప్రత్యేక పూజలు

మేళ్లచెర్వు, జనవరి 1: మండల కేంద్రంలోని శ్రీస్వయంభు శంభులింగేశ్వర స్వామి దేవాలయంలో నల్లగొండ జిల్లా మిర్యాలగూడ 8వ అడిషనల్ సెషన్ జడ్జి అజితసింహారావు కుటుంబ సభ్యులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన్ను ఆలయ మేనేజర్ చిట్టిప్రోలు సత్యనారాయణ శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ త్రిపురం నర్సింహారెడ్డి, పూజారులు విష్ణువర్ధన్‌శర్మ, ధనుంజయశర్మ, కొండారెడ్డి, ధర్మకర్తలు రాముడు, కోటేశ్వరమ్మ పాల్గొన్నారు.



అజిత సింహారావును సన్మానిస్తున్న చైర్మన్ నరసింహారెడ్డి

అంగన్‌వాడీల్లో భయోమెట్రిక్

అంగన్ వాడీ కేంద్రాల నిర్వాహకుల గుండెల్లో 'భయో' మెట్రిక్ మొదలైంది. అంగన్‌వాడీ సేవల్లో పారదర్శకత పెంపునకు ప్రభుత్వం ఈ చర్యలకు పూనుకుంటోంది. దీంతో కేంద్రాలకు వచ్చే వారి లెక్క పక్కగా తెలియడంతో పాటు సరుకులు పక్కదారి పట్టకుండా ఉండే అవకాశముంది.

- మిర్యాలగూడ అర్బన్

- **జనవరి నుంచి అమలుకు కసరత్తు**
- **వేలిముద్ర పడితేనే సరుకులు**
- **నేరుగా లబ్ధిదారులకు అందించడమే లక్ష్యం**
- **సరుకుల దుర్వినియోగానికి అడ్డుకట్ట**
- **పూర్తిదశలో ఆధార్ నెంబర్ల సేకరణ, జియోట్యాగింగ్**

పౌష్టికాహార లోప నివారణే ప్రధాన లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాల సేవలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత పరిచాయి. పూర్వ ఉమ్మడి జిల్లాలో 18ప్రాజెక్టుల పరిధిలో 4202 అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. అందులో నల్లగొండ జిల్లాలోని 9ప్రాజెక్టుల పరిధిలో 2,093 అంగన్‌వాడీ కేంద్రాలుండగా సూర్యాపేట జిల్లాలోని 5ప్రాజెక్టుల పరిధిలో 1119, యాదాద్రి భువనగిరి జిల్లాలోని 4ప్రాజెక్టుల పరిధిలో 990 అంగన్ వాడీ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల పరిధిలో 2,31,976 మంది లబ్ధిదారులకు అంగన్‌వాడీ సేవలు అందుతున్నాయి. వీరిలో 52,830మంది బాలింతలు, గర్భిణులుండగా, 1,79,146 మంది ఆరేళ్లలోపు చిన్నారులు ఉన్నారు. వీరందరిలో పౌష్టికాహార లోపాన్ని నియంత్రించేందుకు కేంద్రాలకు వచ్చేవారికి పప్పు, నూనె, కోడి గుడ్డు, పాలు, బాలామృతం వంటి పౌష్టికాహారాన్ని నిర్వాహకులు పంపిణీ చేస్తున్నారు. మూడేళ్లలోపు చిన్నారులకు వారానికి మూడు కోడిగుడ్లతో పాటు బాలామృతం ప్యాకెట్లు అందిస్తున్నారు. అదేవిధంగా ఆరేళ్లలోపు చిన్నారులకు 75గ్రాములు, బాలింత గర్భిణులకు 150గ్రాముల పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తున్నారు. అందుకు ఒక్కొక్కరికీ రూ. 21 చొప్పున ప్రభుత్వం ఖర్చు చేస్తోంది.

● పక్కాగా సరుకుల పంపిణీ

అంగన్‌వాడీ కేంద్రాల సేవలను బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందించే నిధులకు తోడు రాష్ట్ర ప్రభుత్వం అధనంగా నిధులు కేటాయిస్తోంది. ఈ నిధుల ద్వారా ప్రతినెలా అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదైన చిన్నారులు, గర్భిణి, బాలింతల సంఖ్యకు అనుగుణంగా శిశు సంక్షేమశాఖ పర్యవేక్షణలో సరుకులను సరఫరా చేస్తున్నారు. అయితే కేంద్రాలకు చేరుతున్న సరుకులు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు చేరకుండా పక్కదారి పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం ఆధార్ నెంబర్ల సేకరణతో పాటు





సిబ్బంది పనితీరును మెరుగుపరిచేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకునేందుకు సిద్ధపడింది. కోట్లాది రూపాయల ప్రజాధనంతో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకునేందుకు గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పూర్తిస్థాయిలో హాజరు కాకున్నప్పటికీ నిర్వాహకులు మాత్రం రికార్డుల్లో సంపూర్ణ వివరాలను నమోదు చేసి సరుకులు పక్కదారి పట్టించి సొమ్ము చేసుకుంటున్నట్లు నిఘా వర్గాలు ధృవీకరించి గతంలో ప్రభుత్వానికి నివేదిక అందించాయి. మారుమూల గ్రామాల్లో పనిచేస్తున్న కేంద్రాలపై అధికారుల పర్యవేక్షణ అంతంత మాత్రంగానే ఉండడంతో కాంట్రాక్టర్లు, అంగన్‌వాడీ నిర్వాహకులు ఉమ్మడి సహకారంతో కోడిగుడ్లు, పప్పు, నూనె వంటి సరుకులను బహిరంగ మార్కెట్‌కు తరలించి అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి. దీన్ని నియంత్రించేందుకు ప్రభుత్వం సిద్ధపడి ఆధార్ నెంబర్ల సేకరణ, జియోట్యాగింగ్, బయోమెట్రిక్ పద్ధతిని అమలులోకి తెచ్చేందుకు సిద్ధపడుతోంది. ఈ ప్రక్రియ పూర్తిస్థాయిలో అమలులోకి వస్తే సరుకుల పంపిణీ పక్కగా జరుగి అక్రమాలకు అవకాశం లేకుండా పారదర్శకత నెలకొంటోందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

పారదర్శకంగా సరుకుల పంపిణీ

జిల్లాలోని అంగన్ వాడీ కేంద్రాల్లో బయోమెట్రిక్ పద్ధతి ప్రవేశపెట్టేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఇప్పటికే లబ్ధిదారుల ఆధార్ నెంబర్ల సేకరణ, జియోట్యాగింగ్ పూర్తయింది. బయోమెట్రిక్ అమలుతో అంగన్ వాడీ కేంద్రాల ద్వారా జరుగుతున్న సరుకుల పంపిణీలో పారదర్శకత నెలకొంటుంది. లబ్ధిదారులు నేరుగా కేంద్రాలకు వచ్చి వేలిముద్ర వేసి సరుకులు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ పద్ధతితో కేంద్రాల్లో నమోదైన ప్ర తి ఒక్కరికీ పౌష్టికాహారం నేరుగా అందుతుంది. సరుకులను పక్కదారి పట్టించేందుకు వీలుండదు.

● పుష్పలత, ఐసీడీఎస్ పీడీ



ఏలికకు.. సవాళ్లెన్నో..?

- **ప్రతిపాదనలకే పరిమితమైన మాస్టర్ ప్లాన్**
- **సీఎం కేసీఆర్‌ను ఈ కమిటైనా తీసుకొచ్చేనా..?**
- **ధర్మకర్తల మండలిపై భక్తుల ఆశలు**
- **3న పాలక మండలి ఎన్నికకు ముహూర్తం**



చెర్వుగట్టు రామలింగేశ్వరస్వామి ప్రధానాలయం

చెర్వుగట్టు (నార్కట్‌పల్లి), జనవరి 1 : నల్లగొండ జిల్లాలో అతిపెద్ద క్షేత్రంగా గుర్తింపు పొందిన నార్కట్‌పల్లి మండలంలోని చెర్వుగట్టు శ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో కొలువు దీరిన పాలకమండలికి పలు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. ధర్మకర్తల ముందు పలు అభివృద్ధి పనులు సవాళ్లుగా నిలిచాయి. ఈనెల 16న ధర్మకర్తలు ప్రమాణస్వీకారం చేసినప్పటికిని నిబంధనల ప్రకారం 10రోజుల తదుపరి చైర్మన్‌ను ఎన్నుకోవాల్సి ఉండగా ఈ నెల 3న ఎన్నికకు ముహూర్తం నిర్ణయించారు. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో చైర్మన్ ఎన్నిక జరగనుంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలిసారిగా నియామకమైన ఈ కమిటీతో దేవస్థానంలో చేయాల్సిన అభివృద్ధిపై భక్తులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. గడిచిన నాలుగేళ్లలో కేవలం కొన్ని అభివృద్ధి పనులు మాత్రమే జరిగాయి. సీఎం కేసీఆర్‌ను క్షేత్రానికి తీసుకువచ్చి మరింత అభివృద్ధి పర్చేందుకు సుమారు రూ.100కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన మాస్టర్ ప్లాన్ రెండేళ్లుగా కాగితాలకే పరిమితమైంది.

చేయాల్సిన అభివృద్ధి పనులివే

భక్తుల సౌకర్యార్థం చెర్వుగట్టు దేవస్థానంలో తక్షణం చేయాల్సిన అభివృద్ధి పనులపై నూతన ధర్మకర్తలు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరముంది. కొండపై దాదాపు 10 టాయ్‌లెట్ బ్లాకులు, స్నానపు గదులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాల్సి ఉంది. అదేవిధంగా వానర మూకల చేష్టలతో తరుచూ అంతరాయమేర్పడుతున్న సీసీ కెమెరాల కేబుళ్లతో పాటు విద్యుత్ కేబుళ్లను సైతం అండర్‌గ్రౌండ్ చేయాల్సి ఉంది. సుమారు రూ.6 కోట్ల అంచనా వ్యయంతో 100 గదులతో కూడిన బహుళ అంతస్తుల కాటేజీని నిర్మించాల్సి ఉంది. గిరి ప్రదక్షిణ కోసం గుట్ట చుట్టూ ఉన్న రైతులను సంప్రదించి భూసేకరణ చేయడం, గోశాల నిర్మాణం, పార్వతీ అమ్మవారి గుడి స్థలాన్ని రిజిస్టర్డ్ చేయించడం, భద్రతా చర్యల నిమిత్తం పోలీస్‌శాఖ ఔట్‌పోస్టును మంజూరు చేయడం వంటివి తక్షణం ధర్మకర్తల ముందున్న అభివృద్ధి సవాళ్లుగా చెప్పవచ్చు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న మిషన్ భగీరథ పథకాన్ని ఉపయోగించుకుని శాశ్వత నీటి సమస్యను తీర్చే పక్కా నీటి పథకాలను మంజూరు చేయించడం, రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణం పైనా ధర్మకర్తల మండలి చొరవ చూపాల్సి ఉంది. మొత్తం 25 ప్రతిపాదనలు కమిషనర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి.

వేధిస్తున్న సిబ్బంది కొరత

చెర్వుగట్టు దేవస్థానంపై సిబ్బంది కొరతను తక్షణమే పరిష్కరించాల్సి ఉంది. గడిచిన మూడేళ్లుగా దేవస్థానం నుంచి శాఖాపరమైన ఉద్యోగులు బదిలీ, పదోన్నతిపై వెళ్లడమే తప్ప ఆ పోస్టులను భర్తీ చేసింది లేదు. దీంతో ఇంతకాలం ఇక్కడ పనిచేసిన ఈవోలు అనధికారికంగానే ఎన్ఎంఆర్‌లను పెట్టుకుని పనిచేయించుకుంటూ వస్తున్నారు. పైగా పూర్తిస్థాయి ఈవోని కూడా నేటికి నియమించలేదు. దేవస్థాన నిర్వహణకు కనీసం 40 మందికి తగ్గకుండా ఉండాల్సి ఉంది. కానీ ప్రస్తుతం ఒక సూపరింటెండెంట్, 6 జూనియర్ అసిస్టెంట్‌లు, ఇద్దరు రికార్డ్ అసిస్టెంట్లు, ఇద్దరు అటెండర్‌లు, నలుగురు స్వీపర్లతో కార్యకలాపాలు నెట్టుకొస్తున్నారు. దీంతో దేవస్థాన నిర్వహణలో అధికారులు, సిబ్బంది మధ్య పర్యవేక్షణ కొరవడి తరుచూ వార్తల్లోకెక్కుతున్న పరిస్థితి. ఈ ఇదిలా ఉంటే ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన ధార్మిక పరిషత్ పుణ్యమాని చెర్వుగట్టు దేవస్థానంలో పనిచేయడానికి ఉద్యోగులు ఆసక్తి చూపడం లేదని తెలుస్తుంది. దీంతో కేవలం 25రోజుల్లో స్వామి వారి బ్రహ్మోత్సవాలు రావడం నూతన ధర్మకర్తల మండలిలో ఒకరిద్దరు మినహా అంతా కొత్తవారే కావడంతో మరింత భాద్యత, భారం పడనుంది.

భక్తజనాద్రిగా యాదాద్రి క్షేత్రం

- కిటకిటలాడిన ఉభయ దర్శన క్యూలైన్లు
- స్వామి దర్శనాలకు 6 గంటల సమయం...



ఎమ్మెల్సీలు రాజగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి పూజలు

యాదాద్రిటౌన్, జనవరి 1: కొత్త సంవత్సరంలో సరికొత్త ఆశలు.. కోటి కోరికలతో భక్తజనులు యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహుడి దర్శనానికి తండోపతండాలుగా తరలివచ్చారు. కొత్తఏడాదిని స్వామివారి దర్శనంతో ఆరంభిస్తే సంవత్సరమంతా శుభప్రదంగా సాగుతుందనే విశ్వాసంతో అధికసంఖ్యలో వచ్చిన భక్తులతో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మీనృసింహుడి సన్నిధిలో సోమవారం సందడి వాతావరణం నెలకొంది. ఆలయవీధులు.. దర్శన క్యూలైన్లు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ఆలయ మండపాన్ని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక అలంకరణలు చేశారు. ధర్మదర్శన క్యూలైన్లలో స్వామివారి దర్శనానికి 6 గంటలు, వీవీఐపీ దర్శన క్యూలైన్లలో 3 గంటల సమయం పట్టింది. కొత్త సంవత్సరం సందర్భంగా స్వామివారి దర్శనానంతరం భక్తులకు లడ్డూ, పులిహోర ప్రసాదాలను ఉచితంగా అందజేశారు. అదేవిధంగా భక్తులకు ప్రసాదాల విక్రయానికి నాలుగు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో కొండపైకి వాహనాలను అనుమతించలేదు. నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని యాదాద్రిక్షేత్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీసులు నిఘాను పటిష్టం చేశారు. యాదాద్రిలో హరిహరులకు ఘనంగా నిత్యపూజలు చేశారు. ఉత్సవమూర్తులను పాలతో అభిషేకించి తులసీ దళాలతో అర్చించారు. కొండపైన శివాలయంలో రామలింగేశ్వరుడికి అభిషేకం, బిల్వార్చనలు జరిగాయి.

పాతగుట్ట ఆలయంలో రద్దీ...

అనుబంధ పాతగుట్ట ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. స్వయంభువులను దర్శించుకున్న భక్తులు కుటుంబసమేతంగా ఆర్జిత సేవోత్సవాల్లో పాల్గొన్నారు. దేవదేవుడిని దర్శించుకున్న భక్తులు ఆలయ పరిసరాల్లో బస ఏర్పాటు చేసుకున్నారు. అదేవిధం గా పాతగుట్ట ఆలయంలో ఆలయ సంస్కృతి, టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్యాంకుమార్ భక్తి సంగీత విభావరులు.. రామకోటేశ్వర్‌రావుతో శ్రీనివాస కల్యాణం హరికథా కాలక్షేపం భక్తులను అలరించాయి.

వైభవంగా గోదాదేవి వ్రతపూజలు...

యాదాద్రీశుడి ఆలయంలో కొలవుదీరిన ఆండాళ్ అమ్మవారిని ప్రభాతవేళ ప్రత్యేక పూజలు చేపట్టి దివ్యమనోహరంగా అలంకరించారు. కల్యాణమండపంలో ప్రత్యేక వేదికపై తీర్చిదిద్దిన పూజారులు తిరుప్పావై పాశుర పఠనం జరిపారు. అమ్మవారికి ప్రీతికరమైన కట్టెపొంగలిని నివేదించి భక్తులకు వితరణ చేశారు. దేవస్థాన ప్రధానార్చకుడు నల్లందిగళ్ లక్ష్మీనరసింహాచార్యులు తిరుప్పావై పాశుర వైభవాన్ని భక్తులకు వివరించారు.

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామివారికి సోమవారం భక్తుల నుంచి 33 లక్షల 40 వేల 414 రూపాయల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.



బాలాలయంలో భక్తుల రద్దీ

ప్రముఖుల సందర్శన...

నూతన సంవత్సరం పురస్కరించుకుని యాదాద్రిని పలువురు ప్రముఖులు సందర్శించారు. మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే కనకారెడ్డి, ఎమ్మెల్సీలు ఎలిమినేటి కృష్ణారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, టీఎస్‌ఎస్పీడీసీఎల్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, హైదరాబాద్ వాటర్‌వర్క్స్ సీజీఎం ఫణికుమార్, డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ చంద్రమోహన్ , వైటీడీఏ వైస్‌చైర్మన్ కిషన్ రావులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. వారికి అర్చకులు ఆలయ మండపంలో స్వామివారి ఆశీస్సులను అందజేశారు.